APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

### రూ.120 కోట్ల బడ్జెట్‌తో రాజమౌళి కీలక ప్రకటన..



దర్శకధీరుడు ఎస్.ఎస్ రాజమౌళి తెరకెక్కించిన 'బాహుబలి 1', 'బాహుబలి 2' చిత్రాలు రెండూ ఒకే సినిమాగా రిలీజ్ చేస్తున్న సంగతి తెలిసిందే. 'బాహుబలి: ది ఎపిక్' టైటిల్‌తో అక్టోబర్ 31న భారీ ఎత్తున థియేటర్లలో విడుదల చేస్తున్నారు. దాదాపు ఐదున్నర గంటల నిడివి ఉన్న రెండు పార్ట్స్ ని కలిపి, 3 గంటల 43 నిమిషాల సినిమాగా ఎడిటింగ్ చేసి సరికొత్తగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ప్రమోషన్స్ లో భాగంగా రాజమౌళి 'బాహుబలి 3'పై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

## ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత్

### మహిళల వన్డే ప్రపంచకప్



ముంబయి: మహిళల వన్డే ప్రపంచకప్‌లో భారత్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ టోర్నీలో లీగ్ దశలో ఆడిన అన్ని మ్యాచ్‌ల్లో గెలిచి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన ఆస్ట్రేలియాకు సెమీస్‌లో షాక్ ఇచ్చింది. కంగారూల జట్టుపై టీమ్‌ఇండియా 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ 49.5 ఓవర్లలో 338 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ లక్ష్యాన్ని భారత్ 48.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. జెమీమా రోడ్రిగ్స్ (127లిబీ 134 బంతుల్లో 14 ఫోర్లు) సెంచరీతో మెరిసింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (89బీ 88 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) శతకం చేసే అవకాశాన్ని చేజార్చుకుంది. జెమీమా, హర్మన్‌ప్రీత్ మూడో వికెట్‌కు 167 పరుగుల భాగస్వామ్యం (156 బంతుల్లో) నెలకొల్పారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | శుక్రవారం,31 అక్టోబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 62 | పేజీలు 12 | వెల : 5/-

## నేడు సీఎం రియల్ సర్వే



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఉదయం వరంగల్, హుస్నాబాద్ వరద ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేపట్టనున్నారు. గురువారమే వెళ్లేందుకు ఆయన సిద్ధపడగా.. వాతావరణం అనుకూలించకపోవటంతో హెలికాప్టర్ ప్రయాణం వీలు కాదని పేర్కొంటూ ఏరియల్ సర్వేకు అధికారులు అనుమతించలేదు. ఇదే విషయాన్ని వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం వెల్లడించారు.

## ఎకరాకు రూ.10 వేల పరిహారం



రాష్ట్రవ్యాప్తంగా 4.47 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనాలు అందాయని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. తడిసిన ధాన్యాన్ని కొంటామని, ప్రతి రైతునూ ఆదుకుంటామని చెప్పారు. ఖమ్మంలో మున్నేరు వరద ప్రభావిత కాలనీలు, నయాబజార్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని మంత్రి సందర్శించారు. బాధితులకు భరోసా కల్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో క్లౌడ్ బరస్ట్ అయి... అక్కడి నుంచి మున్నేరుకు భారీగా వరద వస్తుండటంతో ఖమ్మంలోని కాలనీలు ముంపునకు గురయ్యాయని తెలిపారు.

## తన రాజకీయ జీవితంపై బురదజల్లే యత్నం

### మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అసహనం

యాదాద్రి భువనగిరి: తాను పార్టీ మారుతున్నట్టు వస్తున్న వార్తలను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఖండించారు. రాజకీయంగా తాను ఏదైనా నిర్ణయం తీసుకోవాలను కున్నప్పుడు ఆయనే ప్రెస్ మీట్ పెట్టి చెబుతాను అంటూ క్లారిటీ ఇచ్చారు. పార్టీ మార్పు అంటూ తప్పుడు ప్రచారాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

2లో

# ఓరుగల్లు కన్నీరు

## 24గంటలు దాటినా నీళ్లలోనే కాలనీలు

### పునరావాస కేంద్రాలకు ముంపు బాధితులు

### రాష్ట్వవ్యాప్తంగా 12 మంది మృతి.. నలుగురి గల్లంతు

### 4.47 లక్షల ఎకరాల్లో పంటలు జలార్పణం

2లో

### కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రైతుల పరిస్థితి దయనీయం



## అజారుద్దీన్‌కు షాక్ మంత్రి పదవిపై ఎన్నికలసంఘానికి ఫిర్యాదు

### మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన. ఎలక్షన్ కమీషన్‌కు బీజేపీ ఫిర్యాదు

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఓవైపు నియోజకవర్గ పరిధిలో ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా మరోవైపు కీలక నేతకు మంత్రి పదవి ఇవ్వడం సంచలనంగా మారింది.కాంగ్రెస్ అధిష్టానం తాజాగా మాజీ క్రికెటర్, కాంగ్రెస్ మాజీ ఎంపీ మహమ్మద్ అజహరుద్దీన్‌కు మంత్రి పదవి కేటాయించింది. అయితే దీనిపై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం తెలుపుతున్నాయి. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా మంత్రి పదవి ఎలా ఇస్తారు. ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందని ఆరోపించారు. ఈక్రమంలో బీజేపీ నేతలు అజారుద్దీన్ మంత్రి పదవి అంశంపై తెలంగాణ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది.కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందని పేర్కొంటూ తెలంగాణ బీజేపీ నేతలు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డిని కలిసి గురువారం ఫిర్యాదు చేశారు. వచ్చే నెల అనగా నవంబర్ 11వ తేదీన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించి పోలింగ్ జరగనుంది. ఇలాంటి సమయంలో అజారుద్దీన్‌కు మంత్రి పదవి కేటాయించడం ఓ వర్గం ఓటర్లను ప్రభావితం చేయడమే అని బీజేపీ ఆరోపిస్తుంది. అజారుద్దీన్ నియామకాన్ని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనగా పేర్కొంటూ బీజేపీ నేతలు ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.

## బతికుండగానే మార్చురీలోకి రోగి..

### ప్రభుత్వాస్పత్రిలో కలకలం



మహబూబాబాద్: బతికుండగానే ఓ రోగిని మార్చురీకి తరలించిన ఘటన మహబూబాబాద్ ప్రభుత్వాసుపత్రిలో కలకలం రేపింది. దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆర్ఎంవో వెల్లడించారు. చిన్నగూడూరు మండలం జయ్యారం గ్రామానికి చెందిన రాజు అనే ట్రాక్టర్ డ్రైవర్ కాళ్ల నొప్పులు, కిడ్నీ సమస్యలతో బాధపడుతూ ఐదు రోజుల క్రితం ఆసుపత్రికి వచ్చాడు. ఆధార్, అటెండెంట్ ఉంటేనే ఆస్పత్రిలో చేర్చుకుంటామని సిబ్బంది చెప్పారు. దీంతో రెండ్రోజులుగా ఆస్పత్రి ఆవరణలోనే ఉంటున్నాడు. చికిత్స అందకపోవడంతో నీరసంగా శవగారం గది ముందు పడుకున్న అతడిని.. సజీవంగా ఉన్నాడనేది గమనించకుండానే మార్చురీ వరండాలో స్ట్రెచర్‌పై పడుకోబెట్టి తాళం వేశారు. అయితే, శరీర కదలికలు గమనించిన పారిశుద్ధ్య సిబ్బంది.. పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న పోలీసులు అదే ఆస్పత్రిలో అతడికి వైద్యం చేయించారు. దీనిపై ఆర్ఎంవో స్పందిస్తూ.. ఈ ఘటనపై విచారణ జరుపుతామన్నారు. ఆధార్, అటెండెంట్ లేకున్నా.. రోగులకు చికిత్స అందిస్తామన్నారు. చికిత్స ఎందుకు నిరాకరించారో తెలుసుకొని బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

## అజహరుద్దీన్ ఒక్కరే ప్రమాణం

### రాజగోపాల్ రెడ్డికి నో చాన్స్!

### ఆహ్వానపత్రాలు పంపిన రాజ్ భవన్ అధికారులు



(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

మాజీ భారత క్రికెట్ టీమ్ కెప్టెన్, కాంగ్రెస్ సీనియర్ నేత మహమ్మద్ అజహరుద్దీన్ తెలంగాణ మంత్రివర్గంలో చేరనున్నారు. అక్టోబర్ 31, 2025న రాజ్‌భవన్‌లో మధ్యాహ్నం 12:15 గంటలకు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం కోసం ఇప్పటికే ఆహ్వాన పత్రికలు పంపారు. తెలంగాణ మంత్రివర్గంలో మొత్తం మూడు ఖాళీలు ఉన్నాయి. అందుకే అజహర్ తో పాటు మరో ఇద్దరు ప్రమాణం చేస్తారన్నప్రచారం జరిగింది.కానీ హైకమాండ్ మాత్రం ఒక్క అజహర్ విషయంలోనే సమాచారం పంపింది. రెండు ఖాళీలు అలాగే ఉంటాయి. వీటి విషయంలో సీఎం రేవంత్..డిసెంబర్ లో నిర్ణయం తీసుకుంటారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కోసం ఎంతో ఎదురు చూస్తున్నారు. తన పదవిని సీఎం రేవంత్ అడ్డుకుంటున్నారని ఆరోపణలు చేశారు. అయితే ఆయన పేరును హైకమాండ్ ఖరారు చేయలేదు

## అజహరుద్దీన్‌ను క్యాబినెట్లోకి తీసుకోకుండా బీజేపీ కుట్రలు

### తెలంగాణ డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

### బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కుట్రలు చేస్తున్నాయి.

### ఎన్నికల సంఘానికి లేఖ రాయడం చాలా దారుణమని ఆగ్రహం

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)



తెలంగాణ డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాజీ క్రికెటర్ అజహరుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడంపై వచ్చిన విమర్శలపై ఘాటుగా స్పందించారు. ఆయన వ్యాఖ్యానిస్తూ దేశానికి, రాష్ట్రానికి పేరుతెచ్చిన వ్యక్తికి మంత్రి పదవి ఇవ్వాలని చూస్తే వ్యతిరేకించడం సరి కాదు అన్నారు. అజహరుద్దీన్ వంటి అంత ర్జాతీయ క్రీడాకారుడు, ప్రజాసేవలో భాగమయ్యే ప్రయత్నం చేయడమే గర్వకారణమని పేర్కొన్నారు. ఇలాంటి నాయకుడికి పదవి ఇవ్వడాన్ని స్వాగతించాల్సింది పోయి, ఎన్నికల సంఘానికి లేఖ రాయడం చాలా దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర గౌరవం, ప్రజల మనోభావాలను దెబ్బతీ సేలా బీజేపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ .. 'అజహరుద్దీన్ దేశానికి సేవ చేసిన వ్యక్తి. ఆయనకు మంత్రి పదవి

-మిగతా 2లో

## మైనార్టీ ఓట్ల కోసమే అజారుద్దీన్‌కుమంత్రి పదవి

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపణ



హైదరాబాద్: మైనార్టీ ఓట్ల కోసమే ఎమ్మెల్యే కాని అజారుద్దీన్‌ని కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రిని చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు కాంగ్రెస్ మంత్రి వర్గాన్ని విస్తరించడంపై ప్రజలు ఆలోచించాలన్నారు. గురువారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భాజపా అభ్యర్థి దీపక్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ

-మిగతా 2లో



## కాంగ్రెస్ ఆపద మొక్కులు

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆపదమొక్కులు మొక్కుతోందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. 'ఎక్స్'లో కాంగ్రెస్‌పై ఆయన గురువారం విమర్శలు చేశారు. "ప్రభుత్వంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహిస్తున్నట్లు కనిపిస్తోంది. అందుకే పూర్తిగా దిగజారిన పార్టీ పరువును కాపాడుకోవడానికి అడ్డగోలు ప్రయత్నాలు చేస్తోంది. జూబ్లీహిల్స్ ఎన్నిక కోసం సినీ కార్మికులకు వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను క్యాబినెట్‌లోకి తీసుకోవడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వీధుల్లో హడావుడిగా తిరగడం వంటివి... ఆ పార్టీ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనం. ప్రజలు పదునైన ప్రశ్నలతో మంత్రులను నిలదీస్తున్నారు. మంత్రులు వారికి సమాధానం చెప్పలేకపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయ మాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు. ఈ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ డిపాజిట్‌ను కోల్పోయేలా చేసినప్పుడు మాత్రమే.. 2023లో వారు ఇచ్చిన ఆరు హామీలు, 420 వాగ్దానాల అమలును ప్రారంభిస్తుంది. అందుకు ఈ ఎన్నికే సరైన వేదిక" అని కేటీఆర్ పేర్కొన్నారు.

## భారత రాష్ట్ర సమితి పాలనలో జూబ్లీహిల్స్‌పై నిర్లక్ష్యం

### ప్రచారంలో రాష్ట్ర మంత్రులు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా గురువారం పలువురు మంత్రులు ప్రచారం నిర్వహించారు. యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణానగర్ ఏ-బ్లాకు, లక్ష్మీనరసింహనగర్‌లో మంత్రులు ఉత్తమ్‌కు మార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్ పాదయాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థిపై తప్పుడు ఆరోపణలు, ప్రచారాలను ఖండిస్తున్నామని వారన్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని నిరుపేదలు నిర్లక్ష్యానికి గురయ్యారని... ఒక్క రేషన్‌కార్డు మంజూరు చేయక పోవడమే ఇందుకు ఉదాహరణ అని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లో భారత రాష్ట్ర సమితి, భాజపా ఒక్కటయ్యాయని, ఆ పార్టీల కుట్రలను ఛేదించడానికి కాంగ్రెస్‌ను గెలిపించాలని పొన్నం ప్రభాకర్ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే పేదలకు న్యాయం జరుగుతోందని అజారుద్దీన్ చెప్పారు. కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# ఎక్కడా ప్రాణనష్టం జరగకుండా చూడాలి..

## పునరావాసాలకు ముంపు గ్రామాల ప్రజలు



### కల్లాల్లో ధాన్యం సమీప గోదాములకు తరలింపు

### అవసరమైతే వరంగల్‌కు హైడ్రా బృందాలు

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు

### తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో సమీక్ష

హైదరాబాద్: తుపాను ప్రభావిత జిల్లాల్లో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడా ప్రాణనష్టం జరగకుండా చూడాలని, పశువులకు ఆపద రాకుండా చర్యలు చేపట్టాల ని నిర్దేశించారు. వరద ముప్పు ఉన్న ప్రాం తాలు, ముంపు గ్రామాలు.. కాలనీల్లో ఉంటు న్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగిన సహాయం అందించాలని స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తీవ్ర వర్షాల కారణంగా ప్రధానంగా వరి, పత్తి పంటలకు నష్టం వాటిల్లిందని మంత్రులు, కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు. ఉమ్మడి వరంగల్, నల్గొండ జిల్లాలతో పాటు.. హుస్నాబాద్ నియోజకవర్గంలో వరద నష్టం ఎక్కువగా ఉందని అంచనాకు వచ్చారు.

**ధాన్యం కొనుగోలుపై నిరంతర పర్యవేక్షణ**

"అన్ని చోట్లా వరి కోతలు మొదలయ్యాయి. రాష్ట్రంలో ఈసారి 80 లక్షల టన్నుల ధాన్యం కొనాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు తగినట్లుగా పౌరసరఫరాల విభాగం కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలి. వర్షంతో చాలా చోట్ల ధాన్యం తడిసిపోయింది. ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొట్టుకుపోవటం, రైతులు నష్టపోవటం ఆందోళన కలిగించింది. కల్లాల్లో, ఐకేపీ కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే దగ్గర్లోని గోదాములు, మిల్లులకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలి. మిల్లులు, గోదాములు అందుబాటులో లేని చోట.. సమీపంలోని ఫంక్షన్ హాళ్లలో నిల్వ చేయాలి. ఐకేపీ కేంద్రా ల్లో ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం పర్యవేక్షణ అవసరం. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక ఇన్‌ఛార్జిని నియమించండి. ఇప్పుడున్న ఇన్‌ఛార్జులు నిర్లక్ష్యంగా ఉంటే.. వెంటనే వేరే వాళ్లను నియమించండి. ప్రతి ఐకేపీ కేంద్రం నుంచి ఏరోజుకారోజు సాయంత్రం నివేదిక తెప్పించుకోండి. రిపోర్ట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించే అధికారులపై తక్షణం చర్యలు తీసుకోండి. అధికారులు, ఉద్యోగుల సెలవులు రద్దు చేసి.. అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించేలా, ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలి. వర్షాలకు ధాన్యం తడవకుండా తగినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి. విధానపరమైన నిర్ణయాలు అవసరమైతే.. వెంటనే పౌరసరఫరాల కమిషనర్, సీఎస్ దృష్టికి తీసుకురండి. వరద తగ్గిన తర్వాత వ్యవసాయ, రెవెన్యూ విభాగం అధికారులు సంయుక్తంగా సర్వేలు చేసి నష్టాలపై అంచనాలు తయారు చేయాలి.

**ఇన్‌ఛార్జి మంత్రులు సమీక్షించాలి**

తుపాను, వర్షాల ప్రభావమున్న జిల్లాల్లో చేపడుతున్న సహాయక చర్యలు, రహదారుల పునరుద్ధరణ పనులు, ధాన్యం కొనుగోళ్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు సమీక్షించాలి. సొంత జిల్లాల్లో క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, ఇన్‌ఛార్జిగా ఉన్న జిల్లాల్లో ప్రజలను ఆదుకునే చర్యలపై ఎప్పటికప్పుడు దృష్టిపెట్టాలి. ఎంతటి విపత్తు వచ్చినా.. ప్రజలను ఆదుకునేందుకు జిల్లాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తత చాలా ముఖ్యం. అందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేసుకోండి. ఇప్పటికే రాష్ట్రంలో 16 జిల్లాలపై తుపాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వర్షాలతో పాటు ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం ఏర్పడే అవకాశముంది. వెంటనే విద్యుత్ పునరుద్ధరించేలా అప్రమత్తంగా ఉండండి.

# మైనార్టీ ఓట్ల కోసమే అజారుద్దీన్‌కుమంత్రి పదవి

మొదటి పేజీ తరువాయి

కిషన్‌రెడ్డి మాట్లాడారు. "అజారుద్దీన్ దేశానికి సేవ చేశారా? అయితే 2023 ఎన్నికల్లో ప్రజలు ఎందుకు ఓడించారు? ఆయనపై అనేక కేసులున్నాయి. దేశ గౌరవానికి భంగం కలిగించిన వ్యక్తిని గవర్నర్ కోటాలో కాంగ్రెస్ ఎలా ఎమ్మెల్సీని చేస్తుంది? మజ్లిస్ పార్టీని ప్రసన్నం చేసుకునేందుకు కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితిలు ప్రయత్నిస్తున్నాయి. ఒవైసీ సోదరులపై ఈగ వాలకుండా ఈ రెండు పార్టీలు కాపు కాస్తున్నాయి. మజ్లిస్ పార్టీ తమ గుర్తుపై ఎందుకు పోటీ చేయడం లేదో, ఎవరి సూట్‌కేసులకు అమ్ముడుపోయిందో చెప్పాలి. గతంలో మజ్లిస్‌తో కలిసి భారత రాష్ట్ర సమితి ఎలాంటి అరాచకాలు కొనసాగించిందో, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కూడా అదే చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలిస్తే భారత రాష్ట్ర సమితిలో చేరతారు.. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు గెలిస్తే కాంగ్రెస్‌లో చేరతారు. భాజపా ఒక్కటే దేశ సంక్షేమం, గౌరవం కోసం పనిచేసే పార్టీ. జూబ్లీహిల్స్ ఎన్నికలో మంత్రులకు డివిజన్లు కేటాయించారు. వీరు పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారు. పోలీసులతో అక్రమ కేసులు పెట్టిస్తూ ఇతర పార్టీ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితిలు సర్వేలు చేశామని చెబుతూ..తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నాయి. దుబ్బాక, హుజూరాబాద్‌లో మాదిరే భాజపా జూబ్లీహిల్స్‌లోనూ గెలుస్తుంది. ఘట్‌కేసర్‌లో గోరక్షక్ సేవకుడు ప్రశాంత్ కుమార్ (సోనూసింగ్)పై మజ్లిస్ నాయకుడు ఇబ్రహీం ఖురేషీ తుపాకీతో కాల్పులు జరిపిన ఘటన సంచలనం రేపింది. దీన్ని భాజపా తీవ్రంగా ఖండించింది. మేం ఆసుపత్రికి వెళ్లి వైద్యులతో మాట్లాడి ప్రశాంత్‌కు సకాలంలో చికిత్స అందేలా చూశాం. ఈ కేసులో ముగ్గురిని అరెస్టు చేశామని, మరొకరు పరారీలో ఉన్నారని రాచకొండ కమిషనర్ తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించి గోవులను అక్రమంగా తరలించే వారిపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు.. గోరక్షకులపైనే అక్రమ కేసులు బనాయించి బెదిరిస్తున్నారు. దేశంలో మెజార్టీ ప్రజలు గోవులను పూజిస్తారు. వారి మనోభావాలను గుర్తించి గోహత్యపై నిషేధం విధించారు. కానీ ఈ చట్టాలు, నిబంధనలు గత పదేళ్లుగా తెలంగాణలో అమలు కావడం లేదు' అని కిషన్‌రెడ్డి అన్నారు.

# అజహరుద్దీన్‌ను క్యాబినెట్లోకి తీసుకోకుండా బీజేపీ కుట్రలు

మొదటి పేజీ తరువాయి

ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వానికి గర్వకారణం. కానీ బీజేపీ నేతలు ఇది సహించలేక రాజకీయ నాటకాలు ఆడుతున్నారు. మైనారిటీ నేతకు పదవి ఇవ్వడాన్ని ఓర్వలేకే లేఖలు రాస్తున్నారు' అని అన్నారు. రాజకీయాల్లో సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించాల్సిన పరిస్థితిలో, మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని బీజేపీ అడ్డంకులు సృష్టించడం దేశ ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన అన్నారు. మైనారిటీ అన్న కారణంతో ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకోవడం ద్వేషపూరిత రాజకీయమని భట్టి మండిపడ్డారు. భట్టి ఇంకా తీవ్రంగా వ్యాఖ్యానిస్తూ, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కుట్రలు చేస్తున్నాయి. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి ఎలా సహకరించిందో రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదు అని అన్నారు. రాబోయే ఉపఎన్నికల్లో ప్రజలు ఈ రెండు పార్టీల నాటకాలకు మోసపోవరని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీ, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేసే విధానాన్ని కొనసాగిస్తుందని, అజహరుద్దీన్‌కు ఇచ్చే అవకాశం కూడా అదే దిశగా తీసుకున్న నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలతో తెలంగాణ రాజకీయాల్లో మైనారిటీ ప్రాతినిధ్యం, ఎన్నికల వ్యూహాలు కొత్త చర్చలకు దారితీశాయి.



# ఓరుగల్లు కన్నీరు

మొంథా తుపాను ప్రభావిత వర్షాలు ప్రధానంగా వరంగల్, ఖమ్మం నగరాలను తీవ్రంగా నష్టపరిచాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని చాలా కాలనీల్లో ఇళ్లలోకి బుధవారమే నీరు చేరగా.. రెండో రోజు కూడా వస్తువులు బురదనీటిలో నానుతూ.. బియ్యం, ఉప్పులు, పప్పులు, దుస్తులు పాడైన పరిస్థితులు కళ్లకు కడుతున్నాయి. కార్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు నీటిలో నానిపోవడంతో మొరాయిస్తున్నాయి. బుధవారం 45 కాలనీలను వరద నీరు ముంచెత్తగా గురువారం నాటికి 25 కాలనీల్లో ఇంకా నీళ్లు ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వరంగల్–హనుమకొండ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ప్రధాన రహదారులైన హంటర్ రోడ్డు.. ములుగు క్రాస్ ప్రాంతాల్లో భారీగా వరదనీరు నిలిచిపోవటంతో రాకపోకలు నిలిపేశారు. భీమారం ఏరియా, వడ్డేపల్లి, కేయూసీ 100 ఫీట్ రోడ్డు, కాపువాడ, శివనగర్, పెద్దమ్మగడ్డ, జవహర్‌నగర్, బీఆర్‌నగర్, గాంధీనగర్, సమ్మయ్యనగర్, అలంకార్ కూడలి తదితర ప్రాంతాల్లోని కాలనీల్లో వరదనీరు నిలిచి ఉంది. భద్రకాళి ఆలయానికి వెళ్లే రోడ్డు మునిగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. నీట మునిగిన కాలనీల్లో అధికారులు బోట్ల ద్వారా సహాయ చర్యలు చేపట్టారు. 12 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి.. రెండు వేల మందికి ఆశ్రయం కల్పించారు. మంత్రి కొండా సురేఖ, ఎంపీ కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మేయర్ సుధారాణి, ఇరు జిల్లాల కలెక్టర్లు సత్యశారద, స్నేహా శబరీష్ వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో బుధవారం కురిసిన భారీ వర్షానికి విశ్వనాథ కాలనీ శివారులో దేవాదుల ప్రధాన కాలువకు గండి పడింది.

**మహోగ్ర మున్నేరు..**

ఖమ్మం నగరంలో మున్నేరు మహోగ్రరూపం దాల్చింది. గరిష్ఠ నీటిమట్టం 41 అడుగులు కాగా.. బుధవారం రాత్రి 19.25 అడుగులకు, గురువారం రాత్రి 26 అడుగులకు పెరిగింది. బొక్కలగడ్డ, మంచికంటినగర్, వెంకటేశ్వరనగర్, పద్మావతినగర్, మోతీనగర్, పంపింగ్‌వెల్ రోడ్డు, నాయు డుపేట, కేబీఆర్‌నగర్, జలగంనగర్, సాయిగణేశ్‌నగర్, రాజీవ్ గృహకల్ప పరిసరాలు ముంపునకు గురయ్యాయి. మున్నేరు ఉద్ధృతి పెరుగుతుండటంతో స్థానికులను అధికారులు ప్రభుత్వ పునరావాస కేంద్రాలకు తరలించారు. ఖమ్మం నగరపాలిక పరిధిలో నాలుగు, మున్నేరుకు మరోవైపు ఉన్న ఏదులాపురం పురపాలికలో రెండు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటిలో 520 మందికి పైగా పిల్లలు, పెద్దలు ఆశ్రయం పొందారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో వర్షాల వల్ల 20 ఇళ్లు పూర్తిగా నేలమట్టం కాగా.. 30 ఇళ్లు పాక్షికంగా కూలిపోయాయి. 15 ప్రాం తాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. 30 పశువులు మృతిచెందాయి. దేవరకొండ నుంచి కంబాలపల్లికి వెళ్లే మార్గంలో కోరుట్ల గ్రామం వద్ద ఆర్‌అండ్‌బీ రహదారి రెండుగా చీలిపోయి రాకపోకలు నిలిచాయి.

**పలు రహదారుల మూత**

నాగర్‌కర్నూల్ జిల్లాలో వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో పలుచోట్ల రహదారులను మూసివేశారు. శ్రీశైలం–హైదరాబాద్ జాతీయ రహదారి 765లోని ఉప్పునుంతల మండలం పరిధిలో లత్తీపూర్ వద్ద డిండి వంతెన రహదారి మంగళవారం రాత్రి పాక్షికంగా దెబ్బతినగా.. బుధవారం ఉదయానికి 100 మీటర్ల మేర కొట్టుకుపోయింది. దీని పునరుద్ధరణకు చర్యలు చేపట్టిన అధికారులు.. వాహనాలను కొండారెడ్డిపల్లి మీదుగా మళ్లించారు. జిల్లాలోని దాదాపు 12 చోట్ల రోడ్లపై నుంచి వరద ప్రవహించింది.

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

## పంట నష్టపోయిన ప్రాంతాల్లో మంత్రి పొన్నం పర్యటన

**సిద్దిపేట,అక్టోబర్ 30:** సిద్దిపేట జిల్లా కోహెడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం పర్యటించారు. పోరెడ్డిపల్లి గ్రామంలో భారీ వర్షం కారణంగా జరిగిన పంట నష్టాన్ని పరిశీలించారు. వరదలతో దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. పంట నష్టంతో ఆవేదన చెందుతున్న రైతులతో మాట్లాడారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉందని.. పూర్తిగా జలమయం అయిందని తెలిపారు. రైతాంగం పూర్తిగా నష్టపోయిందన్నారు. వేలాది ఎకరాల్లో ధాన్యం దెబ్బతిన్నదని.. కొట్టుకుపోయిందని అన్నారు. వర్షాలకు రోడ్లు మొత్తం దెబ్బతిన్నాయని చెప్పారు. ఇప్పుడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని.. హుస్నాబాద్‌లో పర్యటించాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశామన్నారు. రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయాలకు అతీతంగా రైతాంగాన్ని ఆదుకోవాలని.. ఇక్కడ పర్యటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకొని బాధ్యతగా రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వరదలు వచ్చినప్పుడు అధికారులు ప్రజల మధ్యే ఉండి నష్టపోయిన పంటలను అంచనా వేయాలని, భారీ వరదలకు జరిగిన నష్టాన్ని మొత్తం రికార్డ్ చేయాలని అధికారులను ఆదేశించామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు



# తన రాజకీయ జీవితంపై బురదజల్లే యత్నం

**పార్టీ మారుతున్నారంటూ దుష్ప్రచారం**

**మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అసహనం**

**యాదాద్రి భువనగిరి:** తాను పార్టీ మారుతున్నట్టు వస్తున్న వార్తలను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఖండించారు. రాజకీయంగా తాను ఏదైనా నిర్ణయం తీసుకోవాలను కున్నప్పుడు ఆయనే ప్రెస్ మీట్ పెట్టి చెబుతాను అంటూ క్లారిటీ ఇచ్చారు. పార్టీ మార్పు అంటూ తప్పుడు ప్రచారాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని లక్కారం, చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని చెరువులను పరిశీలించి గంగ పూజను నిర్వహించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని చెరువు నిండినప్పుడు కాలనీలు జలమయం




కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అనంతరం, రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ..' చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి 500 కోట్ల రూపాయలతో ప్రణాళిక రూపుదిద్ద బోతున్నాం. చౌటుప్పల్ చెరువుకు ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తుగా ప్రణాళికలు వేసి దండు మల్కాపురం, లక్కారం వద్ద వరద నీటిని డైవర్ట్ చేయడంతో మున్సిపాలిటీ ప్రజలకు వరద ముప్పు తప్పిందని తెలిపారు. "పార్టీ మారుతున్నానని సొంత పార్టీ వాళ్లు, బయట పార్టీ వాళ్లు నాపై కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజలు దుష్ప్రచారాలను ఎవరు నమ్మవద్దు. నేను ఏదైనా నిర్ణయం తీసుకున్నట్లయితే స్వయంగా ప్రెస్ మీట్ పెట్టి మరి ప్రకటిస్తాను. నేను ప్రస్తుతం సిన్సియారిటీ కలిగిన కాంగ్రెస్ కార్యకర్తను, ఎమ్మెల్యేను.. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే పని చేస్తాను. క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా కార్యకర్తగా అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా కూడా దానికి కట్టుబడి ఉంటా. నా ముందు మునుగోడు అభివృద్ధి తప్ప, మరో ఆలోచన లేదు. నాపై సోషల్ మీడియాలో వచ్చే దుష్ప్రచారాలను నమ్మవద్దు అంటూ కామెంట్స్ చేశారు.

# హన్మకొండలో వరదబాధితుల ఆందోళన

**మేయర్, కమిషనర్ల వాహనాలు అడ్డగింత**

**హనుమకొండ:** హన్మకొండసమ్మయ్యనగర్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. కమిషనర్ చాహత్ , మేయర్ సుధారాణి వాహనాలను వరద బాధితులు అడ్డుకున్నారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. తులసి బార్ దగ్గర గేట్లు ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. గోపాల్‌పూర్ చెరువు మత్తడి వద్ద గేట్లు మూసివేయడంతోనే గండిపడి వరద తీవ్రత పెరిగిందని సమ్మయ్య నగర్ వాసులు ఆందోళన చేపట్టారు. అధికారులు ముందస్తు చర్యలు చేపడితే ఈ పరిస్థితులు ఉండేవి కాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా, హనుమకొండలో వరద ఉద్రిక్తత ఏర్పడింది. మొంథా తుఫాన్ కారణంగా పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. భారీ వర్షాలకు రోడ్లు జలమయం అయ్యాయి. జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజల ఇళ్ళలోకి వరద నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాతావరణ శాఖ సైతం హనుమకొండ, వరంగల్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.

# మా రెండేళ్ల పాలన గురించి కాదు

**పదేళ్లలో మీరేం చేశారో చెప్పండి..**

**కెటిఆర్ విమర్శలకు మంత్రి వివేక సవాల్**

హైదరాబాద్: రెండేళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందని కేటీఆర్ అంటున్నారని.. పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారో కేటీఆర్ చెప్పాలని మంత్రి వివేక్ అన్నారు. బీఆర్ఎస్ రాజకీయ కుట్రతో కాంగ్రెస్ ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తోందని అన్నారు. గురువారం జూబ్లీహిల్స్ పరిధిలోని షేక్ పేట్ డివిజన్ లో ఎన్నికల ప్రచారంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పేదల పక్షాన నిలబడే వ్యక్తిని కాబట్టే అధిష్టానం తనను ఇంచార్జిగా నియంనించిందని అన్నారు. షేక్ పేట్ డివిజన్ అభివృద్ధి చెందలేదంటే పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ను ప్రశ్నించాలని అన్నారు మంత్రి వివేక్. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని కేసీఆర్ మోసం చేశారని... పదేళ్లలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు



ఇచ్చారో చెప్పాలని అన్నారు. షేక్ పేట్ డివిజన్ లో చాలా సమస్యలు ఉన్నాయని.. పదేళ్లలో బీఆర్ఎస్ పట్టించుకోలేదని మండిపడ్డారు. ముస్లిం మైనారిటీ నుండి గతంలో మహమూద్ అలీ మంత్రిగా పని చేసారని.. ఆయన ముస్లిం సమాజానికి ఏం చేయలేదని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అజారుద్దీన్ ని మంత్రి చేస్తోందని.. ఎమ్మెల్సీగా ముస్లిం మైనారిటీ వ్యక్తికి అవకాశం ఇస్తే బీఆర్ఎస్ అడ్డుకున్నారని అన్నారు మంత్రి వివేక్. బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒక్కటేనని.. బీఆర్ఎస్ కు ఓటేస్తే.. బీజేపీకి వేసినట్లేనని అన్నారు. ఇంకా మూడేళ్ళ పాటు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని.. కాంగ్రెస్ వల్లే ఇక్కడ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. యువతకు ఉద్యోగాలు ఇస్తామని బీఆర్ఎస్ గతంలో హామీ ఇచ్చి మోసం చేసిందని అన్నారు మంత్రి వివేక్. 28 రాష్ట్రాల్లో దొడ్డు బియ్యం ఇస్తున్నారని.. సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ, కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు మంత్రి వివేక్.

# మున్నేరు, కృష్ణా ప్రవాహాలపై నిరంతర అప్రమత్తత

**ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం అందుతుంది**

**రైతుల క్షేమం, సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వం చొరవ**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ:** తెలంగాణ ప్రాంతంలో కురిసిన వర్షాలతో మున్నేరుకు వరద పోటెత్తుతోందని.. ఈ నేపథ్యంలో మున్నేరుతో పాటు కృష్ణానదిలోని వరద ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉంటున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు.. నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్యతో కలిసి కీసర వంతెన వద్ద మున్నేరు వరద ఉద్ధృతిని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు వివిధ ప్రాంతాల్లో మున్నేరు వరద పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కృష్ణా, మున్నేరు, కట్టలేరు, వైరా, పాలేరులోని ప్రవాహాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టామని.. మున్నేరుకు అటూఇటూ ఉన్న 40 గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశామని తెలిపారు. ఎవరికీ ఎక్కడా ఎలాంటి ఇబ్బందిలేకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నామని.. గ్రామ సచివాలయాలు, పాఠశాలలను సిద్ధంగా ఉంచామని, ఏ ఇబ్బంది తలెత్తినా వెనువెంటనే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ప్రణాళికలతో ముందుకెళ్తున్నామన్నారు.

# అనుమతి లేని వికాస్ వొకేషనల్ కాలేజ్‌కు నోటీసులు జారీ

**సంగారెడ్డి, అక్టోబర్ 30 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):**

సంగారెడ్డి జిల్లా శాంతినగర్‌లో నడుస్తున్న వికాస్ వొకేషనల్ జూనియర్ కాలేజ్‌కు ప్రభుత్వ అనుమతి లేనట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డీఐఈఓ గోవింద్‌రావు స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం ఒక పబ్లిక్ నోటీసు జారీ చేశారు. ఆ కాలేజీకి గత సంవత్సరం నుండి నడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు అనుమతి మంజూరు కాలేదని పేర్కొన్నారు. శాంతినగర్ లోని ఐబీ ఎదురుగా ఉన్న వికాస్ వొకేషనల్ జూనియర్ కాలేజ్ గుర్తింపు లేకుండా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు, విద్యార్థులు తమ పిల్లలను ఈ సంస్థలో చేర్పించకూడదని సూచించారు.డీఐఈఓ మాట్లాడుతూ, గుర్తింపు లేని విద్యాసంస్థల్లో చేరితే విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాగే, ఆ కాలేజీలో చేరిన విద్యార్థులపై తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు లేదా డీఐఈఓ కార్యాలయం ఎటువంటి బాధ్యత వహించబోదని ఆయన స్పష్టం చేశారు.



# రాహుల్ గాంధీ, ఖర్గే పిలుపు మేరకు ఓటు చోరీ వ్యతిరేక సిగ్నేచర్ క్యాంపెయిన్

### రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సంగారెడ్డిలో 18 వేల సంతకాల సేకరణ

### సంతకాల సేకరణకు సంగారెడ్డిలో విశేష స్పందన

**సంగారెడ్డి, అక్టోబర్ 30 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి)**

ఓటు చోరీపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న సిగ్నేచర్ క్యాంపెయిన్‌కు సంగారెడ్డి నియోజకవర్గంలో అపూర్వ స్పందన లభించింది. నియోజకవర్గంలోని నాలుగు మండలాల 89 గ్రామ పంచాయతీలు, సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలకు చెందిన 64 వార్డుల్లో సంతకాల సేకరణ నిర్వహించి మొత్తం 18 వేల మంది ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో జరిగిన మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ, బీజేపీ దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందన్నారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పిలుపు మేరకు ప్రతి గ్రామంలో వందమంది ఓటర్ల సంతకాలను సేకరించామని అన్నారు. ప్రజల ఓటు హక్కు రక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. సేకరించిన సంతకాల పత్రాలను రేపు గాంధీ భవన్‌లో సమర్పించనున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి చేర్యాల ఆంజనేయులు, సంగారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్, సదాశివపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి, సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు జార్జ్, సంగారెడ్డి మండల అధ్యక్షుడు బుచ్చిరాములు, కొండాపూర్ మండల అధ్యక్షుడు, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సదాశివపేట మండల అధ్యక్షుడు సిద్దన్న, సదాశివపేట పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు రామచందర్ నాయక్, కుమార్, నాయకులు కూన సంతోష్, కిరణ్, నర్సింహారెడ్డి, ఆశి రెడ్డి, గుండు రవి, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మోంథ తుపాన్ ఎడతెరిపి వర్షానికి వరి పంట నీటమునిగింది

**దండేపల్లి,(నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి)**

దండేపల్లి గ్రామానికి చెందిన రైతు బిడ్డ మాదం రాజేందర్ దాదాపు 10 ఎకరాల్లో సాగు చేసిన వరి పంట వరద ఉధృతికి పూర్తిగా నాశనం అయింది ఎడతెరిపి లేకుండా పడుతున్న భారీ వర్షాలతో పెరిగిన వరద నీరు పొలాలల్లోకి చేరి వరి పంటను పూర్తిగా ముంచెత్తింది ఈ దృశ్యం చూసి కన్నీరుతో రాజేందర్ మాట్లాడుతూ "ఇంకా వారం రోజుల్లో వరి కోసే చివరి దశలో ఉంది అప్పులు తెచ్చి ఆశతో వేసిన పంట కళ్లముందే మట్టి కొట్టుకుపోయింది ఇప్పుడు మా కుటుంబానికి చావే శరణ్యం" అని వాపోయాడు. కుటుంబసభ్యులు కూడా కన్నీరు పెట్టుకున్నారు తక్షణమే అధికారులు స్పందించి సమాచారం తెలుసుకునీ వ్యవసాయ అధికారులు వీఏఓ గ్రామ అధికారులుకు ఇక్కడకు చేరుకుని పంట నష్టాన్ని పరిశీలించాలి"పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలి. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం అందేలా చూడాలి అన్నది రైతుల డిమాండు "రైతుల కష్టాన్ని ప్రభుత్వం గుర్తించి వెంటనే పంటకు గరిష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి గ్రామ రైతులు మాట్లాడుతూ "మా బ్రతుకులు పంట మీద ఆధారపడి ఉంటాయి కాబట్టి ప్రభుత్వం వెంటనే ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించాలి రుణ భారం తగ్గించాలి" అని కోరుచున్నారు





# అయ్యప్పస్వాములకు నిత్య అన్న ప్రసాద వితరణ

### పటాన్ చెరువు శాంతినగర్‌అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహణ దేవస్థాన గౌరవాధ్యక్షుడు గురుస్వామి రమాసంజీవరెడ్డి,పటేల్ నర్రాబిక్షపతి' గురుస్వాములకు అయ్యప్ప సేవాదళ్ ఆధ్వర్యంలో సత్కారం

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**





పటాన్ చెరువు శాంతినగర్, శ్రీనగర్ కాలనీలలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో పవిత్ర పూజలతో, నియమ నిష్టల తో, మడివంటలతో నిత్య అన్న ప్రసాదం నవంబర్ 16 నుంచి జనవరి 26 వరకు మధ్యాహ్నం 12:30 నుంచి రెండు గంటల వరకు మహా పడిపూజ, అన్న ప్రసాద వితరణ ఉంటుందని అయ్యప్ప స్వామి దేవస్థానం గౌరవ అధ్యక్షుడు గురుస్వామి కొత్త కాపు రమా సంజీవరెడ్డి, గురు స్వామి దేవాలయ అధ్యక్షుడు పటేల్ నర్రా బిక్షపతి లు తెలిపారు.స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ లు నిత్య అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని అన్నారు. అయ్యప్ప సేవాదళ్ ఆధ్వర్యంలో ఈ పవిత్ర కార్యాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వరుసగా 25 సంవత్సరాలు అయ్యప్ప మాల ధరించిన గురుస్వాములను గౌరవ ప్రదంగా అయ్యప్ప సేవాదళ్ ఆధ్వర్యంలో సత్కరిస్తామని తెలిపారు. నవంబర్ 16న ఉదయం 6 గంటలకు గణపతి హెూమం తో 41 రోజులు మండల పడి పూజలు ఉంటాయని అన్నారు. జనవరి 14న సాయంత్రం నాలుగు గంటల నుంచి కావడి కోలాటం, దీపారాధనలతో పటాన్ చెరువు పురవీధులలో అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహంతో పట్టణ భక్తులతో, అయ్యప్ప స్వాములతో స్వామియే శరణమయ్యప్ప అంటూ గొప్ప ఊరేగింపు ఉంటుందని అన్నారు. 2026 జనవరి 14న మకర జ్యోతి సందర్భంగా అయ్యప్ప స్వామి ఆభరణాల అలంకరణ దీపారాధన తో అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉంటుందని తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం,సకల సౌకర్యాల కోసం భక్తులు విరాళాలు ఇస్తే ఆలయ పూజారికి ఇచ్చి రసీదు పొందాలని అన్నారు. నవంబర్ 16న ఉదయం ఆరు గంటలకు గణపతి హెూమంతో 41 రోజులు మండల పూజలు జరగనున్నాయని గురుస్వాములు కొత్త కాపు రమా సంజీవరెడ్డి, పటేల్ నర్రా బిక్ష బిక్షపతి లు తెలిపారు. పటాన్ చెరువు పట్టణ ప్రజలు, భక్తులు అయ్యప్ప స్వామి దేవాలయాన్ని దర్శించి,స్వామి వారిని సమస్త ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అయ్యప్ప స్వామిని వేడుకొనడానికి, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తమ అయ్యప్ప సేవాదళ్ సభ్యులు సహకరిస్తారని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# దేవుడి భూమిని వదలని కబ్జాదారులు...?

### ??తప్పుడు పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ లు.... ??జిల్లాకలెక్టర్ ,పోలీసుఅధికారులకు ఫిర్యాదు...

### ??శ్రీ రాజరాజేశ్వర నగర్ కాలనీ పబ్లిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫిర్యాదు..




**కరీంనగర్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్తబీ**

కరీంనగర్ పట్టణం బొమ్మకల్ శివారు సర్వేనెంబర్ 125, 126, 129 లోని 10 ఎకరాల భూమిలో లోగోడ లేఔట్ చేసి , దేవుడి గుడి నిర్మాణం కోసం స్థలం విడిచిపెడితే నేడు కొంతమంది ఆ స్థలంపై తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని , ఈ విషయంలో విచారణ జరిపి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శ్రీ రాజ రాజేశ్వర నగర్ కాలనీ పబ్లిక్ వెల్ఫేర్ అసో సియేషన్ అధ్యక్షులు గాండ్ల లక్ష్మీనారా యణ, అసోసియేషన్ బాధ్యులు, కాలనీ ప్రజలు గురువారం రోజున జిల్లా కలె క్టర్కు, పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యా దు చేశారు. 1989 లో చేసిన ఇక్కడి లేఔ ట్ లో 270 ప్లాట్లు చేశారని , ఇందులో గుడి నిర్మాణం



కోసం స్థలం విడిచిపెట్టారని తెలిపారు. అయితే కాలనీ వాసుల సహకారంతో హనుమాన్ దేవాలయం నిర్మాణం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. అయితే శ్రీకర్ అనే వ్యక్తి 2025 సంవత్సరంలో దేవుడి స్థలం కబ్జా చేయడానికి ఆ స్థలాన్ని తప్పుడుగా రిజిస్టర్ చేసుకొని కాలనీ ప్రజలను ఇబ్బంది పెడు తున్నారని ఫిర్యాదులో వివరించారు. కనుక తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకున్న స్థలం విషయంపై తగిన విచారణ చేపట్టి, అక్రమంగా తప్పుడు గా రిజిస్ట్రేషన్ చేసుకుని కాలనీ ప్రజలను ఇబ్బందులను గురిచేస్తున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ముంచెత్తిన మోంథా తుపాన్ వరద దాటికి ఆగమైన రైతుల పంటలు పశువులు !

### జాతీయ విపత్తుగా ప్రకటించి తక్షణ సహాయం అందించాలి సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

**అక్టోబర్ 30:**



ఎల్కతుర్తి మండలంలోని గ్రామాలను మోంథా తుపాన్ ముంచెత్తింది. వరి, మొక్కజొన్న పత్తి మిర్చి కంది చిరుధాన్యాల పంటలు నీటిలో మునిగి రైతాంగం తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటోంది రైతుల బాధను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణ సహాయం ప్రకటించాలంటూ సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్ చేశారు ఎల్కతుర్తి మండల కేంద్రంలో మీడియాతో బిక్షపతి మాట్లాడుతూ "చేతికొచ్చిన పంట కళ్లముందే నాశనం అయింది ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి రైతులకు వెంటనే ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం ముందుకు రావాలి అన్నారు గోపాల్పూర్ గ్రామంలో ఊట్కూరి ప్రభాకర్‌కు చెందిన కోళ్ల ఫారం లో వరదనీరు చేరి రూ.3 లక్షల విలువైన కోడి పిల్లలు చనిపోయాయి పెండ్యాల సాంబయ్య కుమ్మరి కోటి సా.రమేష్ కుడితాడి చిరంజీవి మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ పోలేని శ్రీనివాసరావు పంటలు పూర్తిగా నీట మునిగాయి వల్భపూర్, సూరారం, భావుపేట్, దామేర, చింతలపల్లి గ్రామాల్లో కోసిన వరి ధాన్యం పొలాల్లోనే నీటిలో మునిగిపోయింది గోపాల్పూరు రైతు పెండ్యాల నాగరాజు మూడు పాల దూడలు తాళ్లవాగులో కొట్టుకుపోయాయి భావుపేట రైతు పోలాటి సంపత్‌రావు 150 వరి బస్తాలు కోల్పోయారు ప్రభుత్వం వెంటనే పంట పశు ధాన్యం నష్టానికి ప్రత్యేక నష్ట పరిహారం ప్రకటించాలని బిక్షపతి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు దళిత హక్కుల పోరాట సంఘ జిల్లా అధ్యక్షుడు నిమ్మల మనోహర్ సూర మొగిలి జూపాక రవీందర్ కర్రె రాజు కోదాటి రాజేశ్వరరావు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

# వెలిచాలను నాన్సెన్స్.. అన్న కర్ర రాజశేఖర్...

## అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్యానల్.

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ కర్ర రాజశేఖర్ మాట్లాడుతూ వెలిచాలపై నాన్సెన్స్ అనే పదాన్ని వాడి విమర్శించడం జరిగింది. అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్యానల్ ఏర్పాటు చేశామని మా ప్యానల్ ను గెలిపిస్తే అర్బన్ బ్యాంకు అభివృద్ధి పథంలో నడిపిస్తానని బ్యాంకు మాజీ చైర్మన్ కర్ర రాజశేఖర్ అన్నారు. గురువారం ఒక హోటల్ లో బ్యాంకు మాజీ చైర్మన్లు డి.శంకర్, బోమ్మ రాతి రాజేశంతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మొదట నష్టాల బాటలో ఉన్న బ్యాంకును లాభాల బాటకు తీసువచ్చామని అన్నారు. చిన్నచిన్న వ్యాపారులకు ఈ బ్యాంకు రుణాలు ఇచ్చి ఆదుకోవడం జరిగిందన్నారు. డైరెక్టర్, ఉపాధ్యాక్షునిగా, రెండు సార్లు బ్యాంకు చైర్మన్ గా ఎన్నికైనని తెలిపారు. మొదట చైర్మన్ ఉన్నప్పుడు రూ. 24 కోట్లు డిపాజిట్ చేపించగా రెండవ సారి చైర్మన్ గా ఎన్నికైన తరువాత రూ 78 కోట్లు డిపాజిట్ చేయించానని వివరించారు. ప్రజలకు నమ్మకం ఉంటేనే ఇంత డిపాజిట్ చేశారని అన్నారు. కొందరు అవగాహన లేకుండా ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. డబ్బులు పంచి ఒటర్లను ప్రలోబాలు పెట్టే



ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఏ రాజకీయ ప్యానల్ కాకుండా అన్ని పార్టీల నాయకులను కలుపుకొని ఇండిపెండేంట్ ప్యానల్ ఏర్పాటు చేసుకొని పోటీ చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో పోటీ చేసే సభ్యులు తాటికొండ భాస్కర్, తాడ వీరారెడ్డి,వేదం,బండి ప్రశాంత్ దీపక్, బాశెట్టి కిషన్, బొమ్మరాతి సాయికృష్ణ, శమియోద్దీన్, ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి,ముద్దసాని శ్వేత క్రాంతి, వరాల జ్యోతి, సరిళ్ల రత్తన్ రాజు పాల్గొన్నారు.

# బ్యాంకు ప్రతిష్టను దెబ్బతీసిన ఇద్దరు వ్యక్తులు...?

## రాజకీయ జోక్యం లేకుండా చూస్తాం..మా ప్యానల్ కు ఒక అవకాశం ఇవ్వండి.. ఈరోజు 20 సంఘాలు మద్దతు ప్రకటించాయి.. మెజార్టీతో మా ప్యానల్ గెలుస్తుంది..కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ...

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:**

గత పాలకవర్గాల హాయంలో అర్బన్ బ్యాంకు అద్వాన స్థితికి చేరుకుందనీ, అస్తవ్యస్తంగా మార్చారనీ, బ్యాంకును సమూలంగా ప్రక్షాళన చేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు స్పష్టం చేశారు. నీతి నిజాయితీతో మీ ముందుకు వచ్చిన మా ప్యానల్ అభ్యర్థులకు అర్బన్ బ్యాంకు మెంబర్లు మార్పు కోసం ఆశీర్వదించాలని మంచి మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్లోని మైత్రి హోటల్లో వెలిచాల రాజేందర్రావు అర్బన్ బ్యాంక్ ప్యానల్ అభ్యర్థులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ లో తమ ప్యానెల్ ను గెలిపిస్తే అర్బన్ బ్యాంకు ను ఏ విధంగా తయారు చేస్తామనే అంశంపై ఒక మేనిఫెస్టో మేనిఫెస్టోను ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలం నుంచి అర్బన్ బ్యాంకు అద్వానస్థితికి చేరుకుందని, దీనికి గత పాలకవర్గాలే ప్రధాన కారణమని పేర్కొన్నారు. బ్యాంకు పాలకవర్గాలు బ్యాంకు అభివృద్ధి కోసం దోహదపడాలి కానీ వారి సొంత లాభం కోసం చూసుకున్నారు బ్యాంకును ఏ మాత్రం పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. 8 సంవత్సరాలుగా ఎన్నికలు జరగకుండా కోర్టులో కేసులు వేసి అడ్డుకున్నారని మళ్ళీ వారే వచ్చి మాకు అధికారం కావాలని ఓట్లు అడుగుతున్నారని పేర్కొన్నారు. అనేక అవినీతి ఆరోపణలు ప్రత్యారోపణలు ఇల్లీగల్ మెంబర్షిప్ ఇతర వివాదాస్పద అంశాలు మీడియాలో పత్రికల్లో పెద్ద ఎత్తున వచ్చాయని తెలిపారు. అర్బన్ బ్యాంకు అభివృద్ధి ఏమోగానీ ప్రతిష్టను దెబ్బ తీశారని ఆవేదన వ్యక్తం చేశారు. గోల్డ్ పేట రోల్డ్ గోల్డ్ పెట్టి రుణాలు కూడా తీసుకున్నారని ఆరోపణలు అప్పట్లో వచ్చాయని పేర్కొన్నారు. ఇతర బ్యాంకులు డిపాజిట్లను పెట్టుబడుల కోసం వివిధ రకాల ప్రయత్నాలు చేస్తుంటే అర్బన్ బ్యాంక్ పాలకవర్గాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించాయని మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో మార్పు కోసం కాంగ్రెస్ భావాజాలం కాంగ్రెస్ వ్యక్తిత్వం సామాజిక సేవ నేపథ్యం నీతిమంతంగా నిజాయితీవంతంగా జ్ఞానం పరిజ్ఞానం వారితో కలిసి ఒక ప్యానెల్ ను ఏర్పాటు చేశానని తెలిపారు. అర్బన్ బ్యాంకు ను పూర్తి స్థాయిలో ఆధునీకరించేందుకు తమ ప్యానెల్ కు ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని ఒక అవకాశం ఇచ్చి చూడాలని కోరారు. మంచి సేవా భావం ఎలాంటి లాభ పక్ష లేకుండా పనిచేసేందుకు ముందుకొచ్చిన నిర్మల భరోసా ప్యానల్ ను గెలిపించవలసిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. లారీ అసోసియేషన్, ఆటో



నగర్ అసోసియేషన్, హమాలీ సంఘం పద్మశాలి సంఘం, కాపు సంఘం, రెడ్డి సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం, గౌడ సంఘం, ఐఎంఏ డాక్టర్ల సంఘం బార్ అసోసి యేషన్ తో పాటు దాదాపు 20 సంఘాలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ ప్యానెల్ కు మద్దతు ప్రకటించాయనితెలిపారు. బ్యా ంక్ అభివృద్ధిలో మా తండ్రి జగపతిరావు పాత్ర గణనీయంగా ఉందన్నారు. నాలుగు ఎన్నికల్లో ప్యానల్ ఏర్పాటు చేసి గెలిపించిన ఘనత మా తండ్రిగారిదేనని తెలిపారు. అర్బన్ బ్యాంకు అభివృద్ధికి ఎంతో దోహదపడ్డారని ఆయన ఆశయ సాధనకు తాను అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో 18 వేల మెంబర్లతో నడిచిన అర్బన్ బ్యాంకు నేడు 9000 పరిమితమైందని బ్యాంకును మొత్తం లోపభూయిష్టంగా మార్చి వేశారని పారదర్శకతకు పాతర వేశారని ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో పనిచేసిన కర్ర రాజశేఖర్, గడ్డం విలాస్ రెడ్డిలు ఇరువురు ఆరోపణలు చేసుకొని బ్యాంకు ప్రతిష్టను దెబ్బతీశారని ఆరోపి ంచారు.అర్బన్ బ్యాంకులో రాజకీయ జోక్యం లేకుండా పాలన సాగిస్తామనీ, రాజకీయాలకు ప్రవేశం లేకుండా చేస్తామన్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుదాం. బ్యాంకులో రాజకీయాలకు తావులేదు. ఆ విధంగా కఠినంగా వ్యవహరిస్తాం అని స్పష్టం చేశారు.కోర్టు కేసుల్లో బ్యాంకు చిక్కుకోకుండా.. పారదర్శకంగా పాలకవర్గంతో తను వెన్నంటే ఉండి పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. చిన్న అవినీతి మరకంటకుండా నిర్మల భరోసా ప్యానల్ విధులు నిర్వర్తిస్తుంది. ఏ ఒక్క ఆరోపణ రాకుండా అవినీతి రహితంగా వారితో పని చేయిస్తాం.బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, ఇ లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిఫల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున రాజేందర్, ఆకుల నరసన్న, కొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్, అనంతుల రమేష్, బట్టు వరప్రసాద్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కార్యదర్శి గా

## సామాజిక వేత్త కేడల ప్రసాద్ నియామకం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా, ఖిలావరంగల్ మండలం, రంగశాయి పేట కు చెందిన సామాజిక వేత్త కేడల ప్రసాద్ ను సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కార్యదర్శి గా నియమిస్తూ ఆ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వంలో అవినీతి అక్రమాలు రూపు మాపడానికి సమాచార హక్కు చట్టం ప్రజలకు పట్టం గా పని చేస్తుందని, ఈ చట్టాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఇండియన్ ట్రస్ట్ యాక్ట్ 1882 జాతీయ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన విధివిధానాల ఎజెండా 1.అవినీతి, అక్రమాలను వెలికితీసి న్యాయస్థానాల ద్వారా అరికట్టడం, ప్రతి నిరుపేద సామాన్యులకు న్యాయ సలహా, సేవలు అందివ్వడం. 2.ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం. 3.ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు దక్కేలా కృషి చేయడం. 4.అన్ని విభాగాల్లో ఆర్టీఐ చట్టాన్ని అమలు జరిగే వరకు చర్యలకై కృషి చేయడం, సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడం. 5. విద్యా, వైద్యంలో ఉన్న లోపాలు గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకవస్తూ ప్రమాణాలు మెరుగు పరుచుటకు కృషి చేయడం. 6.మానవ హక్కుల ఉల్లంఘనను నిరోధించడం. 7.ప్రభుత్వ, ప్రజా ఆస్తులు కాపాడడం, ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా చూడడం, ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, అసమర్థ అధికారులను ఆధారాలతో నిరూపించి సమాజంలో దోషులుగా చూపడం, అవినీతి అక్రమాలపై రాజీ లేని పోరాటం, లీగల్ ప్రొసీజర్ తో పని చేయడం. 8.ప్రతి గ్రామంలో రెవెన్యూ, అటవీ, చెరువు శిఖాలు, బంచరాయి, బంజరు, పోరంబోకు, గ్రామ కంఠం భూముల లెక్క తేల్చడానికి కృషి చేయడం. 9.భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకుని ప్రజా సమస్యలపై ప్రభుత్వాలకు నివేదించడం, ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ వినతులు, విజ్ఞప్తులు చేయడం మొదలగు ప్రధాన అంశాలపై సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సంస్థ కృషి చేస్తుంది. 10.రాజకీయ పార్టీలకు, ఎలాంటి ఇతర సంస్థలకు అనుబంధం కాదు,సంబంధం లేదు. మానవ హక్కులను కాపాడడం, మానవ సంబంధాలు మెరుగు పరచడం, మానవత్వాన్ని పంచడం వంటి ఎజెండాతో ముందుకు పోవడం ఈ మా ఈ సంస్థ ప్రధాన ఉద్దేశ్యం అని ప్రసాద్ అన్నారు.ఈ సందర్భంగా ప్రసాద్ నియామకానికి సహకరించిన కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి కి జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ కు పలువురు మిత్రులు అభినందనలు తెలిపారు.



# బాధితులకు అండగా నిలిచిన గుంట శ్రీశైలం..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

జిల్లాలోనీ భీమినీ మండలంకు చెందిన చిర్రం తిరుపతి కుటుంబ సభ్యులను మంచిర్యాల జిల్లా కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం పరామర్శించారు. చిర్రం తిరుపతి కుమారుడు కార్తీక్ ఇటీవల నీటిలో పడి మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్తీక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఐదు వేల రూపాయలు అందించి ఔదార్యం చాటుతున్నారు. బాధిత కుటుంబ సభ్యులకు కురుమ సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కత్తి రమేష్, కొమ్ము మల్లయ్య, చిర్రం పోషం, నారా తిరుపతి, ముదిగిరి రాజయ్య, చిర్రం పర్వతాలు తదితరులు ఉన్నారు.



# వివాహ వేడుకకు

## హాజరైన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం నిజామాబాద్ వాస్తవ్యులు కేతిరెడ్డి జయ–సుధాకర్ రెడ్డి కుమారుడు ఇంద్రకరణ్ రెడ్డి వివాహ వేడుక గురువారం రోజున కరీంనగర్ లోని బొమ్మకల్ బైపాస్ రోడ్డులో గల నటరాజ్ ఫంక్షన్ హాల్లో జరగగా ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

**సంగారెడ్డి, అక్టోబర్ 30 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి)**

సంగారెడ్డి పట్టణంలో నవంబర్ 5న జరగనున్న సదర్ ఉత్సవ సమ్మేళనం పోస్టర్‌ను గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చేర్యాల ఆంజనేయులు కుర్మ యాదవ్, ఆత్మ కమిటీ ఛైర్మన్ తోగర్ పల్లి ప్రభు కుర్మ యాదవ్ పాల్గొన్నారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ, సదర్ ఉత్సవాలు కుర్మ యాదవ సమాజ ఏకతను ప్రతిబింబించే సాంప్రదాయ వేడుకలని, ఇటువంటి సమ్మేళనాలు సమాజ అభివృద్ధికి దోహదం చేస్తాయని తెలిపారు. నవంబర్ 5న జరగనున్న మహాసమ్మేళనానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు గుణపాఠం ఖాయం

## -ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి, అక్టోబర్ 30 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి)**

ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని జూబ్లీహిల్స్ ప్రజలకు సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కు మద్దతుగా షేక్‌పేట్ డివిజన్‌లోని గుల్షన్ కాలనీలో బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, ఆచరణ సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలతో కాలం గడుపుతోంది. జూబ్లీహిల్స్ ప్రజలు తెలివిగా ఆలోచించి ఓటు వేయాలి అని సూచించారు. గతంలో కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని, మళ్లీ ఆ పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించడం ద్వారా కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని ఆయన వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మాజీ హెూం మంత్రి మహమ్మద్ అలీ, మొయ్యద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ మోసాల పై సింగరేణిలో అవగాహన..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సైబర్ మోసాల పట్ల అవగాహన పెంచుకోవాలని సింగరేణిలో ఏరియా రక్షణ అధికారి భూ శంకరయ్య, డి.వై జి.ఎం ఐ.టి కార్పొరేట్ ఎం.శ్రీనివాస రావు అన్నారు. గురువారం మందమర్రి పట్టణంలోని వి.టి.సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు నిర్వహించారు. మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల మేరకు జాతీయ సైబర్ సెక్యూరిటీ అవగాహన నెలగా అక్టోబర్ నెలను ప్రకటించారని అందుకు అనుగుణంగా అధికారులు గనుల పై కార్మికులతో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోజురోజుకు సైబర్ మోసాలు నేరాలు పెరుగుతున్నాయిని ఆర్థిక లావాదే వీలకు సంబంధించిన సమాచారం అపరిచిత వ్యక్తులకు తెలుపవద్దు అని అన్నారు. సైబర్ నేరాల పై నిర్వహించిన క్విజ్ పోటీలో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వి.టి.సి అధికారి శంకర్, డి.వై మేనేజర్ ఐ.టి రవి, శిక్షణ అధికారి అశోక్ పాల్గొన్నారు..




# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎంపీడీవో లలిత కుమారి

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో ఎంపీడీవో లలిత కుమారి నాగిరెడ్డిపేట గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇళ్లను సందర్శించడం జరిగింది ఇందిరమ్మ ఇల్లు ఎవరికైతే మంజూరు అవడం అయిందో వారు త్వరగా ఇళ్ళను ప్రారంభించాల్సిందిగా లబ్ధిదారులతో కోరడం జరిగింది ఎవరైతే ముందుగా డబ్బులు పెట్టడానికి సిద్ధంగా లేరో వారికి ఐకెపి ద్వారా లక్ష రూపాయలు ముందస్తుగా అందజేయడం జరుగుతుందని ఆమె తెలపడం జరిగింది ఇప్పటివరకు మొదటి దశ బిల్లులు ఎంతమందికి పడ్డాయో సెక్రెటరీ నీ అడిగి తెలుసుకోవడం జరిగింది ఒకవేళ అలబ్ధిదారులు వారికి మంజూరు అయినటువంటి ఇళ్లను నిర్మించుకోకపోతే వాటిని ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో రద్దు చేయడం జరుగుతుందని తెలియడం అయ్యింది ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ మన్నె వెంకటి శ్రీనివాస్ గౌడ్ పల్లి రాజు మనీ విజయ్ చాకలి విజయ్ అలాగే ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



# కార్మికులకు రావలసిన వేతనం ఇప్పించిన

## బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుల్లపల్లి ఇండస్ట్రీ ఏరియాలో "ప్యూర్ ఓ నేచురల్ వేర్వాస్ ఎగ్జిక్యూటివ్" కంపెనీ లో గణేష్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి కంపెనీ లో పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల కంపెనీ లో పనిచేస్తున్న గణేష్ మానేయడం జరిగింది... గణేష్ అనే కార్మికుడు కి ఒక నెల వేతనం, 35000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యాజమాన్యం నీ ఎన్నిసార్లు అడిగినా గణేష్ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు, అని తెలుసుకొని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు గణేష్ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "ప్యూర్ ఓ నేచురల్ వేర్వాస్ ఎగ్జిక్యూటివ్" కంపెనీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావలసిన ఒక నెల వేత్తనం మొత్తం 35000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు గణేష్ మాట్లాడుతూ నాకు మా కుటుంబానికి న్యాయం చేసిన కార్మికనాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.



# నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి స్థలం పరిశీలించిన జిల్లా కలెక్టర్

-నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలి -ఆస్పత్రికి వచ్చే రోగులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి -వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**నీలగిరి వార్త అక్టోబర్ 30**
**వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులు శరవేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతనంగా నిర్మిస్తున్న ముప్పై పడకల ఆసుపత్రి స్థలం తో పాటు నిర్మాణ మ్యాప్ ను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని ఆదేశించారు. నూతన భవన నిర్మాణ పనులు చేపడుతున్న నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పక్కన ఉన్న భవనాల్లోకి తరలించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి వేగంగా భవన నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అదే విధంగా



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ వైద్యాధికారులతో మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా, టీబీ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్ వివరాలను హెల్త్ యాప్ లో అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఇతర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన భీమ్ భరత్

- కుమ్మరి గూడ గ్రామంలో గుడిసె యాదయ్య నూతన శ్రీ లక్ష్మీ నరసింహ రియల్ ఎస్టేట్ ఆఫీసు ను ప్రారంభించిన భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి చేవెళ్ల**

షాబాద్ మండలం కుమ్మరి గూడ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని లబ్ధి దారులకు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ నియామక పత్రాలు ఇచ్చి ప్రారంభించారు. ఈ స్కీమ్ ద్వారా అర్హులైన పేదలందరికీ సొంత ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు వచ్చే ఆర్థిక సంవత్సరానికి గానూ ఒక్కో నియో జకవ ర్గానికి 3,500 ఇండ్లను కేటాయించింది. కాగా ఈ విడతలో సొంత జాగా ఉన్న వారికే ఇండ్లను కేటాయిస్తోంది అని తెలియజేశారు ...మరియు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారికి అదనంగా రూ. లక్ష సాయం అందించనున్నట్లు తెలిపారు. అంటే బీసీ, మైనార్టీ వర్గాలకు ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు సాయంగా అందిస్తుంటే, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం రూ. 6 లక్షలు సాయం అందించనున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల్లోనూ ఈ వాగ్దానం చేసింది. ఇందిరమ్మ ఇండ్లు స్కీమ్ ద్వారా ఇల్లు కట్టుకునేందుకు ఎస్సీ, ఎస్టీలకు రూ. 6 లక్షలు, ఇతరులకు రూ. 5 లక్షలు సాయంగా అందిస్తామన్నారు ఇప్పుడు అందుకు అనుగుణంగానే హామీని అమలు చేస్తోంది అని కొనియాడారు ..ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మహిళల పేరు మీదే అందించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మహిళలు సంతోషంగా ఉంటే రాష్ట్రం బాగున్నట్లే అని పేర్కొంది. అందుకే



ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను మహిళ పేరు మీద మంజూరు చేయనున్నట్లు తెలిపారు... ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న షాబాద్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య , షాబాద్ మండల మాజీ సర్పంచ్ తమ్మాలి రవీందర్ , షాబాద్ ఎంపీటీసీ అశోక్ ,షాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేందర్ ,మన్మరి మాజీ సర్పంచ్ సత్యనారాయణ ,నర్సిములు , నవీన్ , ఆనంద్ , వెంకటేష్, రవీందర్ రెడ్డి , సమీర్ పాషా ,లక్ష్మి నారీ,మల్లయ్య, నరేష్, మల్లారెడ్డి, గుల అనంత్తయ్య, పెద్దేటి మహేందర్, ఆయా గ్రామా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుడిసె రంగయ్య , గ్రామ ప్రజలు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు......

# బొడ్రాయి పున: ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నవాబ్ పేట్ మండలం చిట్టిగిద్ద గ్రామంలో శ్రీశ్రీశ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ గ్రామ నాభిశిల బొడ్రాయి పునః ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని, స్వామి వార్లను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ల శాసనసభ్యులు "కాలే యాదయ్య" . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... శ్రీశ్రీశ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ గ్రామ నాభిశిల బొడ్రాయి పునః ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఎమ్మెల్యే తో పాటు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు మరియు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# చిట్టి గిద్ద గ్రామంలో శ్రీశ్రీశ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న

## చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి. పామేన బీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబ్ పేట్ మండలం చిట్టిగిద్ద గ్రామంలో శ్రీశ్రీశ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మరియు గ్రామ నాభిశిల బొడ్రాయి పునః ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని, స్వామి వార్లను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీశ్రీశ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మరియు గ్రామ నాభిశిల బొడ్రాయి పునః ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి , బి బ్లాక్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి , ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గణపురం ప్రసాద్ ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్, అర్కతల మాజీ సర్పంచ్ వడ్డె రాములు సంగారెడ్డి ,దయాకర్ రెడ్డి ,బందయ్య గౌడ్ , రాంరెడ్డి , మల్లేష్ ,సురేష్,మహేష్ ,రాజేష్ ,రమేష్ పార్టీ నాయకులు, భక్తులు. గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# బీసీ ల 42 రిజర్వేషన్ల సాధనకై నిరహార దీక్షలో పాల్గొన్న భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

షాబాద్ మండలం అంబేద్కర్ విగ్రహం వద్ద జరుగుతున్న 42% బీసీ ల రిజర్వేషన్ ల సాధన సమితి ఆధ్వర్యంలో నిరహార దీక్ష చేపట్టారు ఈ దీక్ష ఈ రోజు కి 19 వ రోజు సందర్భంగా చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ హాజరై వారికి మద్దతు పలికి సంఘీభావం తెలిపారు...ఈ కార్యక్రమంలో వీరితో పాటు గా షాబాద్ మండలం మాజీ సర్పంచ్ తమ్మాలి రవీందర్ ,మాజీ జడ్పీటీసీ జడల రాజు, ఎంపీటీసీ అశోక్ , కేసరం మాజీ సర్పంచ్ మంగలి చెన్నయ్య ,సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సిములు ,షాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేందర్ ,మన్మరి మాజీ సర్పంచ్ సత్యనారాయణ ,అంతారం మాజీ సర్పంచ్ బుచ్చయ్య వెంకటయ్య ,తమ్మాలి రమేష్ , నవీన్ ఆనంద్ , వెంకటేష్ , నర్సిములు ఈనాడు ప్రవీణ్,రాపోల్ నర్సిములు, సమీర్ పాషా సీనియర్ నాయకుడు నరం రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం విస్తృత ప్రచారం..

## పాల్గొన్న మంత్రి జూపల్లి, జగదీశ్వర్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్, మంత్రి జూపల్లి కృష్ణారావు , జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఎర్రగడ్డలో జరుగుతున్న ఎన్నికల ప్రచార కార్యక్రమంలో గడప గడపకు తిరుగుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని, నవీన్ యాదవ్ విజయానికి పూర్తి మద్దతు ప్రకటిస్తూ ప్రచారం చేశారు. ప్రచారం లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలని వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ "కాంగ్రెస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ అభివృద్ధికి రూ. 200 కోట్ల నిధులను మంజూరు చేసింది. ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు గ్రేటర్ హైదరాబాద్ రూపురేఖలను మార్చుతున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జిల్లా కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యువత కాంగ్రెస్ కార్యకర్తలు, పలువురు పార్టీ అభిమానులు ఘనంగా పాల్గొని, కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ విజయానికి ఉత్సాహభరితమైన మద్దతు ప్రకటించారు.



# శ్రీ శుభంకరి సేవా సమితి నిర్వహించే కోటి దీపోత్సవ పూజకు ఆహ్వానిస్తూ

## మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గారికి ఆహ్వానము.

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ గారి నివాసంలో నిజాంపేట్ మునిసిపల్ కార్పొరషన్ లో ప్రగతి నగర్ బతుకమ్మ ఘాటు వద్ద శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజి వారి దివ్య ఆశీస్సులతో శ్రీ శుభంకారి సేవా సమితి నిర్వహించే కోటి దీపోత్సవానికి ముఖ్య అతిధిగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ని కలిసి 6/11/2025 గురువారం నుంచి 10/11/2025 సోమవారం వరకు ప్రతి రోజు సాయంత్రం 5:00 గంటలకు ప్రతీనగర్ బతుకమ్మ ఘాట్ వద్ద ధార్మిక ప్రవచనం %ు% పూజా కార్యక్రమనికి రావాలని ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందచేసిన శ్రీ ఆలేటి శ్రీనివాసరావు చైర్మన్ ఎస్.వి.సి ఇన్ఫ్రా డెవలపర్స్, దుగ్గిరాల యాజ్ఞ వాల్క్య దిలీప్ కుమార్ శర్మ (శ్రీ శుభంకరి సేవా సమితి వ్యవస్థాపకులు శ్రీ లక్ష్మీ గణపతి సుబ్రహ్మణ్య దేవి ఉపాసకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

## పార్టీ కండువా కప్పి స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్

**షాబాద్ మండలం,నీలగిరి వార్త**

షాబాద్ మండలం కుమ్మరి గూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముదిరాజ్ సంగ అధ్యక్షులు గుళ్ళ లక్ష్మీనారాయణ వారితో పాటు గా 10 మంది నాయకులు ఈ రోజు కుమ్మరిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యకులు గుడిసె రంగయ్య అధ్యక్షతన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ చేతుల మీదుగా కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు ... వీరితో పాటుగా కుమ్మరి నర్సింలు , కుమ్మరి చంద్రయ్య , జనం పెట్ ఆంజనేయులు , గొల్ల అనంతయ్య , శీలం మల్లేష్ , చెక్కల రమేష్ , మల్లయ్య పార్టీ లో చేరారు ...ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు...



# ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ





- రెండు మూడు రోజుల్లో హాస్టల్ భవనం ప్రారంభించాలి
-విద్యార్థులకు వసతి కల్పించే విధంగా అన్ని సిద్ధం చేయాలి
-విద్యార్థులకు ఈ దశ ఎంతో కీలకంలిచదువుతూనే భవిష్యత్తులో ఉన్నత స్థాయిల్లో స్థిరపడడానికి అవకాశం
లిలివనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**నీలగిరి వార్త అక్టోబర్ 30 వనపర్తి జిల్లా ప్రతినిధి**

గురువారం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధి లోని ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళా శాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శి ంచారు. విద్యార్థులు కలెక్టర్ ఘన స్వాగతం పలికి కళాశాలలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలలోని తరగతి గదులు,ల్యాబ్ లు సహా ఇతర సదుపా యాలను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సిబ్బందిని ఆరా తీశారు. బోధన సౌకర్యాలు,విద్యార్థుల అభ్య సన సామర్థ్యాల గురించి అధ్యాప కులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ఆవరణలో నిర్మితమైన హాస్టల్ భవనాన్ని సందర్శించి అందులో విద్యా ర్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఉన్నా యా లేవా అని తనిఖీ చేశారు. రెండు మూడు రోజుల్లో హాస్టల్ భవనాన్ని ప్రారంభించి విద్యార్థులకు వసతి కల్పించే విధంగా అన్ని సిద్ధం చేయాలని సూచిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ హాస్టల్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ విద్యా ర్థులు నిత్యం క్రమశిక్షణ పాటిస్తూ ఏదో ఒక కొత్త నైపుణ్యాన్ని పెంపొందించుకొని, ఉన్నత స్థాయికి చేరి తర్వాతి తరం విద్యా ర్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని,కాబట్టి విద్యార్థులు చక్కగా చదువుకోవాలని సూచించారు.విద్యార్థులకు ఈ దశ ఎంతో కీలకమని ఇప్పుడు బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయిల్లో స్థిరపడ డానికి అవకాశం ఉంటుందని ఆ దిశగా చదువుకోవాలన్నారు.గతంలో హాస్టల్ విషయంలో ఇబ్బంది ఉండేదని, ఇప్పుడు ఇక్కడే వసతి గృహం కూడా ప్రారంభం కాబోతోందని తెలియజేశారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడ వచ్చి చదువుకునే విద్యార్థులకు ఈ కళాశాల ఆహ్లాదకర వాతావరణాన్ని అందించే విధ ంగా కాపాడుకోవాలన్నారు.కలెక్టర్ కళా శాల సందర్శనకు వచ్చిన సందర్భంగా సిబ్బంది కలెక్టర్ ని శాలువాతో సత్కరించి మొమెంటో అందజేశారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ జయచంద్ర, అసి స్టెంట్ బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆంజ నేయులు ,మునిసిపల్ కమిషనర్, ఎంపీ డీవో,ఇతర అధి కారులు, విద్యా ర్థులు, తదితరులు పాల్గొన్నారు .

# మహిళలపై వేధింపుల నివారణ అవగాహన సదస్సు

షీ టీం, బాలానగర్ ఆధ్వర్యంలో భాగ్యరథి డిగ్రీ కాలేజీలో అవగాహన సదస్సు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

మహిళల భద్రత, రోడ్డు రక్షణ మరియు సైబర్ నేరాల నివారణ కోసం షీ టీం, బాలానగర్ ఆధ్వర్యంలో భాగ్యరథి డిగ్రీ కాలేజీలో అవగాహన సదస్సు నిర్వహించ బడింది.ఈ కార్యక్రమంలో మహిళలపై వేధింపులు, సైబర్ నేరాలు మరియు రోడ్డు భద్రతపై విద్యార్థులకు విలువైన సూచనలు ఇవ్వబడ్డాయి.ఈ కార్యక్రమం లో హాజరైన వక్తలు విద్యార్థులకు విలువైన సూచనలు తెలియజేశారు.సర్వైలెన్స్ మరియు సైబర్ క్రైమ్‌పై జాగ్రత్తగా ఉండాలని సూచిం చారు.మొబైల్ ఫోన్‌కి అవసరంలేని యాప్స్‌కి అనుమతులు ఇవ్వకూడదన్నారు. ఫోన్‌లో అన్ని సేఫ్టీ సెట్టింగ్స్ ఆన్ చేయాలి మరియు టి సేఫ్ యాప్ ఇన్‌స్టాల్ చేసుకో వాలని వారు కోరారు.ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 చేసి, 8 నొక్కితే మొబైల్ ట్రాకింగ్ ప్రారంభమవుతుంది. ప్రతి 2 నిమిషాలకు ఒకసారి భద్రతా అల ర్ట్‌లు వస్తాయని అన్నారు.రోడ్డు భద్రతపై బైక్ నడిపేవారు మరియు వెనుక కూర్చునే వారు ఇద్దరూ సరైన హెల్మెట్, నీ ప్యాడ్స్, గ్లోవ్స్ ధరించాలని కోరారు.మత్తు పదా ర్థాల వినియోగం మానుకోవాలి మరియు మంచి ప్రవర్తన నైతికతను పాటించా లన్నారు.మహిళలపై వేధింపులపై సవరణ



చేసిన చట్టం ప్రకారం శిక్ష 14 సంవ త్సరాల నుంచి జీవిత ఖైదు లేదా మరణ దండన వరకు విధించబడుతుందని గుర్తు చేశారు.ఈ సదస్సు లో ప్రిన్సిపల్ నవీన్ రాజ్,డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్,షీ టీమ్ బాలానగర్ సభ్యులు ఎ ఎస్ ఐ లాల్ బహ దూర్,హెడ్ కానిస్టేబుల్ జి.శివయ్య,హెడ్ కానిస్టేబుల్ రాజేష్,పోలీస్ కానిస్టేబుల్ సునీల్ కుమార్,ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ సైనితిషా తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు,అక్టోబర్ 30 నీలగిరివార్త:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. గురువారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా వెంగల్ రావు నగర్ డివిజన్ లోని యాదగిరి నగర్ లో బూత్ నెంబర్ 141 నుండి 145వ బూత్ లలో తాండూరు ఎమ్మెల్యేమనోహర్ రెడ్డి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు గోపాల్ ,మనోజ్ , తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే బీఎంఆర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలతో ముఖాముఖీగా మాట్లాడి, ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బి ఆర్ ఎస్ గెలుపు ఖాయం

- నవంబర్ 4న కేటీఆర్ రోడ్డు షో

**తాండూరు,అక్టోబర్ 30 నీలగిరివార్త:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బి ఆర్ ఎస్ గెలుపు ఖాయం అని మాజీ మంత్రి సబితా రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ గెలుపే లక్ష్యంగా నవంబర్ 4వ తేదీన సోమాజిగూడ డివిజన్ పరిధిలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ రోడ్ షో ఏర్పాట్లపై మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి , ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సమావేశమై చర్చించారు.తరువాత వారు స్థానిక



జూబ్లీహిల్స్ లో పర్యటించిన మాజీ మంత్రి సబితా రెడ్డి, ఎమ్మెల్యే లు

# బి ఆర్ ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీత విజయం కోసం రవియాదవ్ ప్రచారం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బిఆర్ఎస్ అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత విజయం కోసం ఎర్రగడ్డ డివిజన్ సుల్తాన్ నగర్ బస్తిలలో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మార బోయిన రవి యాదవ్ కారు గుర్తుకు ఓటు వేసి శ్రీమతి మాగంటి సునీత గోపి నాథ్ ని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి పాదయాత్ర ద్వారా ఇంటి ఇంటికి కరపత్రం ద్వారా ప్రచారం చేయడమైనది ఈ ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభిం చింది. కారు, కేసీఆర్ ను ప్రజలు కోరు కుంటు న్నారు అని ప్రజా వాహిని లో చర్చ జరుగుతోందని కేసీఆర్ ప్రజార ంజకమైన పాలన కోసం బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత కి ఓటు వేసిఆ విజయం తో కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలని రవి యాదవ్ ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఓటర్ల కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాస్, రాజు, గడ్డ మహేష్, స్వామి ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, మజీద్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.







# అవినాష్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ స్నాతకోత్సవ్ 2025 గ్రాడ్యుయేషన్ వేడుక..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

వాణిజ్యం, నిర్వహణ విద్యలో ప్రముఖ పేరున్న అవినాష్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ తన వార్షిక గ్రాడ్యుయేషన్ వేడుక, స్నాతకోత్సవ్ 2025, ను హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం 20222025 గ్రాడ్యుయేషన్ బ్యాచ్, అధ్యాపకులు కుటుంబాలకు గర్వకారణంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. ఏజిఐ ఛైర్మన్ డాక్టర్ అవినాష్ బ్రహ్మదేవర మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్లు పట్టుదల, ఆవిష్క రణ, సమగ్రతతో నాయకత్వం వహించాలని కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి, విశిష్ట అతిథిగా సిఎంఏ ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ గడ్డం నరేష్ రెడ్డి లు హాజరయ్యారు. వివిధ శాఖలు, రంగాలలో టాపర్లకు బంగారు పతకాలు ప్రదానం చేశారు. కె. మేఘవర్ష రెడ్డి ఓవరాల్ టాపర్ అవార్డు అందుకున్నారు, తరువాత స్థానాల్లో ప్రొద్దుటూరి తనుశ్రీ, శాలిని, మేఘనా సర్దివాల్ లు ఉన్నారు.2 వేల మందికి పైగా గ్రాడ్యుయేట్లు తమ వృత్తిపరమైన ప్రయాణాలలోకి అడుగుపెట్టడంతో వేడుక ముగిసిందనీ , నైతిక భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న వాణిజ్య నిపుణులను పెంపొందించడంలో ఏజీఐ నిబద్ధతను పునరుద్ఘాటించిందనీ ఈ సందర్భంగా తెలిపారు.




# మన బ్రతుకులకు భరోసానిచ్చిన "కారు గుర్తు"కు ఓటువేయాలి.... బిఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కావాలి

బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని ఈరోజు 103 – బోరబండ డివిజన్ బాబా సైలానీ నగర్ లో బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ , మాగంటి సునీత గోపీనాథ్ కి మద్దతుగా వారి కుమార్తెలు దీక్షిత, అక్షిత లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పేద ప్రజల బ్రతుకులకు భరోసానిచ్చిన పార్టీ బిఆర్ఎస్ అయితే, అబద్ధపు హామీలతో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక ప్రజలకు మొండి "చెయ్యి" చూపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాబట్టి నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో మన బ్రతుకులకు భరోసా నిచ్చిన బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ 3వ నెంబర్ పై ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిసి జె ఏ సి ఆధ్వర్యంలో బిసి సంఘాల, బిసి కుల సంఘాల సమావేశం..

ముఖ్య అతిథిగా పాల్గొనీ దిశా నిర్దేశనం చేసిన ఆర్ కృష్ణయ్య ...

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అశోక హోటల్ లకిడికాపూల్ లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ సంఘాలు, బీసీ కుల సంఘాల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, 130 బిసి కుల సంఘాలతో భవిష్యత్తు కార్యాచరణ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తే ఒప్పుకోమని, స్థానిక సంస్థ ఎన్నికల్లో లీగల్ గా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలిపారు. రిజర్వేషన్ల విషయంలో మాకు బిచ్చం వద్దు, మాకు న్యాయం కావాలని ధ్వజమెత్తారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించే వరకు బీసీ పోరాటం ఆగదు అని పేర్కొన్నారు. పార్టీలపరంగా రిజర్వేషన్ కల్పిస్తే రాష్ట్రంలో ధర్నాలు, నిరసనలు కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. నవంబర్ రెండో వారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రథయాత్ర ప్రారంభిస్తామని తెలియజేశారు. బీసీ సంఘాలు ఏకమై ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.సి జె ఏ సి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సీఆర్ నాయుడుకు టీడబ్ల్యూజేఎఫ్ నివాళులు ముగిసిన అంత్యక్రియలు

అంత్యక్రియలకు హాజరైన ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

అనారోగ్యంతో మరణించిన సీనియర్ పాత్రికేయుడు చెరుకూరి రంగయ్య నాయుడు అలియాస్ సీఆర్ నాయుడు భౌతిక కాయానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ తరపున నివాళులర్పించారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్ గురువారం పటాన్ చెరు భీరంగూడలోని సిఆర్ నాయుడు నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ సీఆర్ నాయుడు భార్య ఝాన్సీలక్ష్మీ, కూతురు హిమబిందు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. శ్రీనివాస్ తో పాటు ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా నాయకులు సంజీవ్ కుమార్ కూడా నివాళులర్పించారు. ఇదిలా ఉండగా పలువురు జర్నలిస్టులు సీఆర్ నాయుడు భౌతిక కాయానికి నివాళు లర్పించారు. మధ్యాహ్నం ఆయన అంత్యక్రియలు పూర్తయ్యాయి.



# తుఫాన్ ఎఫెక్ట్ నివారణ కోసం అందరూ సమన్వయంతో పనిచేయాలి

.సమస్యలు గుర్తించి సంబంధిత అధికారులతో పరిష్కార మార్గం చేపట్టాలి.

శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి-

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 30**

గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధికారులతో మాట్లాడుతూ మొంథా తుఫాన్ దాటికి దెబ్బతిన్న రోడ్లను ఆర్ అండ్ బి శాఖ అధికారులు గుర్తించి.. రైతులు ధాన్యం రవాణాకు ఇబ్బంది కలగకుండా గ్రామాల నుంచి వచ్చే రోడ్లలో గుంతలను గుర్తించి తక్షణమే మరమ్మత్తులు చేయాలి అని అన్నారు.. ముఖ్యంగా పంట చేతికి అంది వచ్చేవేళ తుఫాను రైతన్న తీవ్ర నిరాశకు ఇబ్బందులకు గురిచేసిందని రైతుకు అండగా అధికారులంతా నిలవాలని కోరారు... పంట నష్టం అంచనావేసేందుకు వ్యవసాయ అధికారులు రెవిన్యూ అధికారులు సంయుక్తంగా ప్రతీ గ్రామానికి వెళ్లి పంట పొలాలను పరీక్షించి సర్వే నిర్వహించాలన్నారు... నివేదికలు అందజేయాలన్నారు... లివిద్యుత్ సమస్యలను సంబంధిత అధికారులు, గాలి కి తెగిపోయిన కరెంట్ లైన్స్, పోల్స్ అన్నిటిని గుర్తించి వెంటనే పునరుద్ధరించాలి అన్నారు..ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు...మిల్లర్లు పెద్ద మనసుతో రైతు సంక్షేమం కోసం తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని రైస్ మిల్లర్స్ ను కోరారు...మిల్లుల వద్ద రైతుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు... ఎంఈఓ లు ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు... గ్రామస్థాయిలో ఏ సమస్యలున్న గుర్తించి సంబంధిత అధికారులకు తెలియచెప్పే బాధ్యతను ఉపాధ్యాయులు చేపట్టాలన్నారు...అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేయడం జరుగుతుందని అందులో అధికారులు గుర్తించిన సమస్యలను, చేపట్టిన చర్యలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని కోరారు... అకాల ఆపద సమయాన్ని ఎదుర్కొనేందుకు అధికారులు పరస్పర సహకారంతో సమిష్టిగా కృషి చేయాలని కోరారు... ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ, పోలీస్ శాఖ, అగ్రికల్చర్, మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి, ఎంపీడీఓ లు, పంచాయతీ రాజ్ శాఖ, ఎలక్ట్రికల్ శాఖ, ఎంఈఓలు, ఇరిగేషన్, మిల్లర్స్, వేములపల్లి ఎమ్మార్వో హేమలత, ఎండిఓ జితేందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు..



## పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న - పటేల్ రమేష్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నారని మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. సూర్యాపేట పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సుమారు ?50,000 విలువైన సీలింగ్ ఫ్యాన్స్, ట్యూబ్ లైట్లను తన సొంత నిధులతో అందజేశారు. విద్యార్థినులు చదువుకునే వాతావరణం మరింత అనుకూలంగా ఉండేలా కృషి చేస్తామన్న పటేల్ రమేష్ రెడ్డి త్వరలోనే సుమారు ?5 లక్షల వ్యయంతో ఆధునిక కంప్యూటర్లు ఏర్పాటు చేస్తారని వారు తెలియజేశారు. విద్య భవిష్యత్తు నిర్మాణానికి పునాది అన్న నమ్మకంతో విద్యాభివృద్ధికి శ్రద్ధ చూపటం అభినందనీయమని అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న , జ్యోతి కరుణాకర్, నేరెళ్ల మధు , షేక్ ఫారుక్, యాట వెంకన్న ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు ట్యూబ్ లైట్స్ , సీలింగ్ ఫ్యాన్స్ అందజేశారు.ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థినులు తమ కళాశాల అభివృద్ధికి అండగా నిలుస్తున్న పటేల్ రమేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీవాణి, వైస్ ప్రిన్సిపాల్ మౌనిక, లెక్చరర్ లు శ్రీవిద్య, శివ లీల, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## కలకోవ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం

"పౌరహక్కులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత: ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్"

"పౌరహక్కులకు భంగం కలిగిస్తే కఠినచర్యలు రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాపరాజు రామారావు"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 30**

మునగాల: మండలపరిధిలోని కలకోవ గ్రామంలో గురువారం ఎస్సీ కాలనీలో పౌరహక్కుల దినోత్సవంకార్యక్రమాన్ని నిర్వహించారు,ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీడీవో కుంటల రమేష్ రమేష్ దీన్ దయాల్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నాపరాజు రామారావు,లు హాజరై మాట్లాడుతూ,పౌరహక్కులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాటికి భంగం కలిగిస్తే వారిపై చట్టపరమైనచర్యలు తీసుకుంటామని,రాజ్యాంగం పౌరులకు కొన్నిహక్కులు కల్పించాయని, వాటిని ప్రతి ఒక్క పౌరుడు అనుభవించాలని హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయనివారు ఈసందర్భంగా హెచ్చరించారు,ఈసందర్భంగా గ్రామంలోప్రజలకుపౌరహక్కుల పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎన్ రామారావు, స్పెషల్ ఆఫీసర్ బుంగరాజు, ఎం.పీ.ఓ. నరేష్, ఏపీవో శైలజ,గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు, హాస్టల్ వార్డెన్, వెలుగు సి.సి, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు, ఎస్సీ కాలనీవాసులు మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాస్, పాతకోట్ల లింగయ్య, సిర్రా వెంకన్న, పాతకోట్ల వెంకన్న, మునగలేటి శ్రావణ్, పాతకోట్ల లచ్చయ్య, బచ్చలకూరి సత్యం,మునగలేటి నాగయ్య, సిర్రా శ్రావణ్, నిమ్మ వెంకటేశ్వర్లు, చిర్ర వీరబాబు, చిర్రా విక్రమ్, గణేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

**నీలగిరి వార్త గరిడేపల్లి...**

గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో ఇటీవల కురిసిన మొ%శీ%దా తుఫాన్ వల్ల పడిపోయిన వరి పంటను పరిశీలిస్తున్న తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు యనాల సోమయ్య . ఈ సందర్భంగా యానాల సోమయ్య మాట్లాడుతూ గరిడేపల్లి మండలంలో వివిధ గ్రామాలలో కురిసిన తుఫాను వల్ల వరి రైతులకు తీవ్ర నష్టం జరిగిందని దీనిని ప్రభుత్వ అధికారులు వెంటనే పంట పంట నష్టాన్ని సర్వే నెంబర్లు ఆధారంగా పంట నష్టాన్ని వ్యవసాయ అధికారులు పర్యటించి తీసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ప్రతి రైతుకి ఎకరానికి 45 వేల రూపాయల చొప్పున నష్టపరిహానాన్ని చెల్లించాలని, రెండవ పంట కోసం రైతులకు రైతుబంధును వెంటనే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బిక్షమయ్య ఆలవాల ప్రసాద్ శ్రీకాంత్ శ్రీకాంత్, వెంకటేశం, కిరణ్, సత్యనారాయణ, గోపి, రామారావు, కిరణ్, కాశయ్య తదితరులు పాల్గొన్నారు



## 204 మైనారిటీ గురుకులాల్లో దోబీల బిల్లులను తక్షణమే చెల్లించాలి

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్...**

తెలంగాణ రాష్ట్రంలోని మైనారిటీ గురుకుల సంక్షేమ హాస్టళ్లలో పనిచేసే దోబీల సంవత్సర పెండింగ్ బిల్లులు తక్షణమే రిలీజ్ చేయాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ప్రభుత్వాన్ని కోరారు. సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ పట్టణంలో జిల్లా అధ్యక్షులు గూడెపు నాగలింగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మాట్లాడుతూ గతంలో మైనారిటీ గురుకుల సంక్షేమ హాస్టళ్లలో పనిచేసే రజక వృత్తిదారులు ఆందోళన చేపట్టిన ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరమని వారన్నారు. సంవత్సరం నుంచి ఉతికిన బట్టల బిల్లులు రాక రజక వృత్తిదారులు ఆర్థిక ఇబ్బందులతో ఆందోళనకు గురవుతున్నారని కాబట్టి వెంటనే 204 మైనారిటీ గురుకుల సంక్షేమ హాస్టళ్లకు 2 కోట్ల రూపాయల పాత బకాయిలు విడుదల చేసి వృత్తిదారులను ఆదుకోవాలి మైనారిటీ గురుకుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ గారిని గోపి రజక కోరారు. సమావేశంలో జిల్లా యూత్ అధ్యక్షులు ఉల్లెంగుల వెంకటేశ్వర్లు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమర్రాజు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## కూలిన మిద్దె కప్పు ఇల్లు

ఆదుకోవాలని వేడుకోలు - తాసిల్దార్ కు వినతి పత్రం

**దేవరకొండ నీలగిరి వార్త**

వర్ష ఉధృతికి తడిసి మిద్దె కప్పు ఇల్లు కూలిపోయింది గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దేవరకొండ మండలంలోని చింతబ్బాయి గ్రామానికి చెందిన నోముల మల్లేశ్వరి ఇల్లు మిద్దె కూలింది. దీంతో ఇంటిలోని సామాన్లు సైతం పక్క వంటిలో ఏర్పాటు చేసుకొని రాత్రి తలదాచుకున్నట్లు నోముల మల్లేశ్వరి భర్త నోముల మల్లేష్ తెలిపారు. తన ఇంటి అధికారులు సందర్శించి విచారణ చేసి తగు న్యాయం చేయాలని కోరుతున్నాడు.



## రైతుల మేలు కోసమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

రైతుల మేలు కోసమే కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రం 1 వ వార్డు కుడ కుడ లో శ్రీ గౌతమి ఫార్మర్ మార్కెటింగ్ మ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వరి ధాన్యాన్ని మార్కెట్ యార్డ్ కు తీసుకువచ్చేటప్పుడు ఆరబెట్టుకొని, తేమ శాతం లేకుండా తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఐకెపి సెంటర్లలో ధాన్యం వర్షాలకు తడవకుండా టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, సూర్యాపేట మండల అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ, తన్వీర్ హుస్సేన్, విజయ్, సాయి నేత, ఏవో ధరావతు వెంకటేశ్వర్లు, ఏఈఓ శైలజ, రైతులు వేములకొండ లక్ష్మయ్య, సైదులు, వల్లాల రాజు, పిండిగ వెంకయ్య, వేములకొండ గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఏక్తా దివాస్ కార్యక్రమానికి ఆహ్వానం

నేడే మునగాల మండల కేంద్రంలో జరుగు,రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి ఎస్సై బి ప్రవీణ్ కుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 30**

మునగాల:ఏక్తా దివాస్ సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా రేపు అనగా శుక్రవారం ఉదయం 7:00 గంటలకు లిమునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ లి ఆధ్వర్యంలో మునగాల మండల కేంద్రంలో లిమునగాల మండల ఎమ్మార్వో ఆఫీస్ నుండి గణపవరం రోడ్డులో ఎంపీడీవో ఆఫీస్ (రన్ ఫర్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమంలో మునగాల మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల మేధావులు విద్యావంతులు వివిధ రంగాలలో ఉన్న ప్రజలు నాయకులు,యువకులు. ఉత్సాహవంతులు పాల్గొని విజయవంతం చేయగలరని ఓ ప్రకటనలో మునగాల ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్ తెలిపారు.




## తుఫాన్ బీభత్సానికి నీటమునిగిన పంట పొలాలకు నష్ట పరిహారం ఇవ్వాలి

రైతులు ఆత్మహత్య చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది

రైతుసంఘం రాష్ట్రఉపాధ్యక్షులు కామ్రేడ్ బుర్రి శ్రీరాములు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 30**

మునగాల:మొంథా తుఫాన్ ప్రభావానికి నీట మునిగిన పంట పొలాలకు పత్తి చేలకు నష్టపరిహారం ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండలంలోని వివిధ గ్రామాలను రైతు సంఘం ఆధ్వర్యంలో జగన్నాధపురం, కలకోవ, నరసింహులగూడెం, గ్రామాలలో వరి పంట, పత్తి, మిరప చేలను పరిశీలన చేసినారు ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ మొంథా తుఫాను మండలంలో ఎడతేరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి వివిధ గ్రామాలలో వరి పంట పొలాలు నీట మునిగి పోయినాయని రైతు కంట కన్నీరే మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రైతులు ఎకరానికి 20నుంచి 25 వేల రూపాయలు పెట్టుబడి పెట్టినారని దిక్కుతోచని స్థితిలో ఉన్నారని సుమారు 4700 ఎకరాలు కు పైగా రైతులకు నష్టం జరిగిందన్నారు.ప్రభుత్వం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకుంటే రైతులు ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పంట నష్ట దాయకని అంచనా వేసి నీట మునిగిన వరి పత్తి చేలకు రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని ఆయన కోరినారు, ఈకార్యక్రమంలో రైతు సంఘంజిల్లాఉపాధ్యక్షులు షేక్ సైదా, రైతుసంఘం జిల్లానాయకులు బెల్లంకొండ సత్యనారాయణ,వీరబోయిన ఎంకన్న, మండవ వెంకటాద్రి, షేక్ ఖాజాబీ, వెంపటి బ్రహ్మం, ధర్మరాజు, బాబు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.





# నేల వాలిన పంటలను పరిశీలిస్తున్న సిపిఐ(ఎం) తెలంగాణ రైతు సంఘం నాయకులు

## తుఫాన్ కు దెబ్బతిన్న పంటలకు తగిన పరిహారం అందించి ఆదుకోవాలి సిపిఐ(ఎం) డిమాండ్

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో గత రెండు రోజులుగా మండలంలో మొంథ తుఫాను తాకిడతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం తక్షణమే తగిన పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం తుఫాన్ ప్రభావంతో మండలంలోని అనేక గ్రామాలలో దెబ్బతిన్న వరి, పత్తి, మిర్చి ఇతర పంటలను పార్టీ మండల కమిటీ, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్నలు ఆరుగాలం అనేక వ్యయ ప్రయాసలు కోర్చి సాగు చేస్తున్న పంటలు చేతికందే సమయంలో తుఫాన్ ప్రభావంతో నీటిపాలై కావడంతో రైతన్నకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక పర్యాయాలు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో పంటలు తీవ్రంగా దెబ్బ తినడంతో పాటు మిగిలిన పంటలు సైతం చేతికందే సమయంలో నీటి పాలు కావడంతో రైతన్న తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో భారీ వర్షాలతో దెబ్బతిన్న వరి పంటలకు ఎకరాకి 25 వేలు, ప్రత్తి పంటకు ఎకరానికి 40 వేలు, మిర్చి పంటకు ఎకరానికి 60 వేల రూపాయల నష్టపరిహారం అందించి రైతులను అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోతకు గురైన రోడ్లు, కాలవ కట్టలు, చెరువు కట్టలకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని అన్ని గ్రామాలలో మురికి కాలువలు తీయించి పారిశుధ్యం పనులు చేపట్టాలని కోరారు. అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి పంటనష్టం అంచనా నివేదికలను తయారు చేయాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోస పోకుండా తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి తగిన మద్దతు ధర చెల్లించి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, నాయకులు రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, పగడికత్తుల నాగేశ్వరరావు, మార్తి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు, శ్రీనివాసరావు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు...



# వరంగల్ జిల్లా కూరగాయల మార్కెట్లో వ్యాపారం చేస్తూ మరణించిన వ్యాపారస్తులకు, హమాలీలకు.

## ఆర్థిక సహాయం అందించిన వరంగల్ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం కమిటీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ అధ్యక్షులు జారతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం మార్కెట్లో చనిపోయిన వ్యాపారస్తుల 20 మంది కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జారతి శ్రీనివాస్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి మార్కెట్లో చనిపోయిన కుటుంబాలకు ఒకరోజు టెండర్ పెట్టి వచ్చిన డబ్బులను చనిపోయిన వ్యాపారస్తులు గుమాస్తాలు హమాలి కార్మికులకు సహాయం చేయడం జరుగుతుందని అన్నారు. మార్కెట్లో ఉన్న వ్యాపారుస్తులం అందరం ఒకరోజు టెండర్ తో కొంత మంది వ్యాపారం చేసి వచ్చిన ఆదాయాన్ని ఆర్థిక సహాయంగా ఇవ్వడం జరిగింది అన్నారు. దీని వలన రైతులకు గాని వినియోగదారులకు గాని ఇబ్బంది కలగకుండా ఒక్క వ్యాపారస్తులు కొంత మంది వ్యాపారం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఒక్కో కుటుంబానికి 20వేల చొప్పున హమాలి కార్మికులకు 10000 చొప్పున ఇవ్వడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మంత్రి కొండా సురేఖ ఆదేశంతో నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ప్రధాన కార్యదర్శి గులాం సర్వర్ మున్నా, కార్పొరేటర్ చింతాకుల అనిల్, సోమిశెట్టి ప్రవీణ్, కాంగ్రెస్ టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ బాబు, కోశాధికారి మల్లూరి బాబు రావు, గౌరవ సలహాదారులు ఎం ఏ. బాబా, కాసర్ల రాజు, పిన్న మల్లేశం, పోకల రజనీకాంత్, పి.వీరన్న ,బొజ్జ శ్రీహరి, ఉగ్గే యుగేందర్, షేర్ల కుమార్, కొండా హరి, రాయిశెట్టి శ్రీనివాస్, హమాలీ కార్మికులు చీకటి కుమార్, సాంబయ్య, సారయ్య, రవి, మొగిలి, మోహన్, బబ్బూరి నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.



# వరద ప్రభావ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్

## తక్షణ సహాయక చర్యలకు అధికారులను ఆదేశించిన కలెక్టర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ భారీ వర్షం కారణంగా వరద ఉధృతి పెరగడంతో నగరంలోని పలు కాలనీలు జలమయం కాగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలను గురించి విధుల్లో ఉన్న అధికారులతో ఆయా కాలనీల పరిస్థితులను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరద తీవ్రత అధికంగా ఉన్న కాలనీల్లో తాజా స్థితిగతులను అడిగి తెలుసుకుని రెవెన్యూ, పోలీస్, ఎస్డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ డిఆర్ఎఫ్ బృందాలు అందిస్తున్న సహాయక చర్యలను పరిశీలించారు. గోపాలపూర్ ఊర చెరువు తో పాటు ప్రగతి నగర్, వివేక్ నగర్, అమరావతి నగర్, 100 ఫీట్ల రోడ్డు, సమ్మయ్య నగర్ ప్రాంతాలను కలెక్టర్ సందర్శించి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ఆయా ప్రాంతాలలోని కాలనీలు వరద నీటిలో చిక్కుకోగా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించి తక్షణ సహాయక చర్యలకు ఆదేశించారు. అక్కడ నుండి హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్ ప్రాంతంలో నివసిస్తున్న ఒక కుటుంబం వరదలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమాచారం రావడంతో కలెక్టర్ క్షేత్రస్థాయిలో ఆ ప్రదేశానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని సహాయక చర్యల్లో పాల్గొంటున్న డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయంతో బోటులో బయటకు తీసుకువచ్చి పునరావాస కేంద్రానికి ఆ కుటుంబాన్ని తరలించారు. సీఎస్ఆర్ గార్డెన్ సమీపంలో వరద ముంపు తీవ్రంగా ఉండడంతో అక్కడ ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలకు చెందిన 470 మంది విద్యార్థినులను సురక్షితంగా బయటకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించగా డిఆర్ఎఫ్ సిబ్బంది లైఫ్ బోట్ల ద్వారా హాస్టల్ నుండి బయటకు తీసుకు వచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల ద్వారా హసన్పర్తి లోని డిగ్రీ కళాశాలకు, సుబ్బయ్య పల్లి లోని కళాశాలకు, మడికొండలోని బాలికల కళాశాలకు తరలించారు. విద్యార్థినులను అధికారులు, సహాయక బృందాలు సురక్షితంగా తరలిస్తుండగా కలెక్టర్ అక్కడే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించారు. హనుమకొండలోని అలంకార్ జంక్షన్ తో పాటు కాపు వాడలో వరద ముంపు గురైన కాలనీలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వరద ముంపు గురైన కాలనీలో ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ సహాయక చర్యలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. వరద నీటి వల్ల ముంపునకు గురైన ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు వరద ప్రభావ పరిస్థితులపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ, కాజీపేట తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, భావు సింగ్, సూపరింటెండెంట్ జగత్ సింగ్, కిరణ్ కుమార్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ శ్యాం కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మున్నేరు వరద ప్రభావితుల గోడును వినండి

## తుఫాన్‌తో నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోండి. బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**అక్టోబర్ 30:**

మున్నేరు తీరాన నివసించే పేద ప్రజల గుడిసెలు వరద నీటిలో మునుగుతుంటే, వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా, అధికార పార్టీ మంత్రులు మాత్రం తమ పార్టీ కార్యాలయాల నిర్మాణం కోసం ప్రభుత్వ భూములను ఆగమేఘాలమీద కేటాయించుకోవడం విడ్డూరంగా ఉందని భారతీయ జనతా పార్టీ (బిజెపి) జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. గురువారం నాడు ఖమ్మం నగరంలోని మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి, బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా, మీ పార్టీ కార్యాలయాలకు ఇండ్ల స్థలాలు కాదు... ముందుగా మున్నేరు నిర్వాసితులకు స్థలాలు ఇవ్వండి" అంటూ ఆయన ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మున్నేరు వరదలతో ప్రజలు ప్రతి ఏటా తమ ఆస్తులను కోల్పోతున్నా, ప్రభుత్వాలు వారిని ఏమాత్రం పట్టించుకోవడం లేదని నెల్లూరి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో మంత్రులు తమ పార్టీ కార్యాలయాల కోసం ప్రభుత్వ భూములు తీసుకుంటున్నారని, కానీ ఈ నిర్వాసిత ప్రజలకు ఒక్క ఇల్లు స్థలం కూడా ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ఆయన తీవ్రంగా విమర్శించారు.

**రిటైనింగ్ వాల్ పనులను తక్షణమే పూర్తి చేయాలి**

మునుపటి బీఆర్ఎస్ ప్రభుత్వం మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పేరుతో రూ. 150 కోట్ల ప్రాజెక్టును ప్రారంభించినప్పటికీ, అది నేటికీ పూర్తి కాలేదని బిజెపి జిల్లా అధ్యక్షులు ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే ప్రాజెక్టు వ్యయాన్ని రూ. 650 కోట్ల నుండి రూ. 1200 కోట్లకు పెంచడాన్ని ఆయన ప్రశ్నించారు. కేవలం వ్యయాన్ని పెంచుకోవడమే తప్ప, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధి చూపడం లేదని ఆయన విమర్శించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం పేదలను వారి స్థలాల నుండి తరిమివేసి, నేటివరకు వారికి పూర్తి స్థాయిలో పరిహారం ఇవ్వకపోవడం ప్రభుత్వ దుర్వ్యవస్థకు నిదర్శనమని కోటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే వరదలతో ఆస్తులు కోల్పోయిన ప్రజలకు ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. వందలాది కుటుంబాలు ముంపు ప్రాంతంలో భీతితో జీవనం సాగిస్తున్నారని, వారి కన్నీళ్లను ప్రభుత్వం తుడవకపోతే ప్రజల తీర్పు తప్పదని ఆయన హెచ్చరించారు.

**రైతులకు తక్షణ పరిహారం ఇవ్వాలి**

మున్నేరు బాధితుల సమస్యలతో పాటు, ఇటీవల సంభవించిన ముంథా తుఫాన్ (తుఫాను) వల్ల జిల్లాలో దాదాపు 60 వేల ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని ఆయన వెల్లడించారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం ప్రకటించి, పంట రుణాలను మాఫీ చేయాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. రైతుల నష్టం కేవలం ఆర్థికంగానే కాకుండా, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే స్థాయిలో ఉందని, వారిని ఆదుకోవడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని ఆయన నొక్కి చెప్పారు. ఈ సందర్భంలో, పునరావాస కేంద్రాల ఏర్పాటు, ఆహారం, వైద్య సేవల విషయంలో అధికారులు సమర్థవంతంగా వ్యవహరిస్తున్నారని ప్రశంసించారు. అయితే, ప్రభుత్వ స్థాయిలో స్పష్టమైన నిర్ణయాలు లేకపోవడం వల్లనే బాధితుల భవిష్యత్తు ఇంకా అంధకారంలో ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ పర్యటనలో బిజెపి నాయకులు అల్లిక అంజయ్య, దారా మల్లేశ్వరి, వీరవెల్లి రాజేష్, జ్వాల నరసింహారావు, కొణతం లక్ష్మీనారాయణ, ఆర్ వి ఎస్ యాదవ్, రుద్ర గాని మాధవ్, రీగన్ ప్రతాప్, దాసు, వల్లెపు రాము,వేముల వెంకటేష్ , శ్రీకాంత్ , తదితరులు పాల్గొన్నారు.



# ముంపు ప్రాంతాలను పరిశీలించిన వరంగల్ కమిషనర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నిట్ట మునిగిన ప్రాంతాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా పలు కాలనీలలో గృహ నిర్బంధమైన ప్రజల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ఉండాలన్నారు. అధికారులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే స్పందించాలని కోరారు.



# మోంథా తుఫాన్ వలన దెబ్బ తిన పంట పొలాలను పరిశీలించిన మార్కెట్ చైర్మన్..

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో మోంథా తుఫాన్ వలన దెబ్బ తిన్న పంట పొలాలను పరిశీలించిన మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం దృష్టి కి తీసుకెలుతామని చెప్పినారు.... ఈ కార్యక్రమంలో తహసీల్దార్,,ఎంపీడీఓ,ఎంపీవో,గరిడేపల్లి రామారావు, దెబ్బతిన్న పొలాలను పరిశీలించినారు...



# వరద ప్రభావిత ప్రాంతాలు అలంకార్ సర్కిల్, కాపువాడ, కాకతీయ కాలనీ లో పర్యటించిన.

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య .

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండలోని అలంకార్ సర్కిల్, కాపువాడ, ప్రాంతాల్లో వరద ప్రభావాన్ని స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి స్వయంగా పరిశీలిస్తున్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గురువారం స్థానిక ప్రజలను పరామర్శించారు. ట్రాక్టర్ లో వెళ్లిన ఎంపీ నీటమునిగిన ప్రాంతాలను సందర్శించి, బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు పాల ప్యాకెట్లు, త్రాగునీరు పంపిణీ చేస్తూ తక్షణ సహాయం అందించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, అవసరమైన సహాయక చర్యలు తీసుకునేలా అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఇతర అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ నగర వరద బాధిత ప్రాంత ప్రజలకు

## ఆందోళన వద్దు- అండగా ఉంటా. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పరిధి ఎన్ఎన్ నగర్ బిఆర్ నగర్ వరద ముంపు ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి క్షేత్ర స్థాయి లో పర్యటించిన రాష్ట్ర మంత్రి శ్రీమతి కొండా సురేఖ వరద ముంపు బాధితులను పరామర్శించి, కొనసాగుతున్న సహాయక చర్యలను ప్రత్యక్షంగా మంత్రి సురేఖ సమీక్షించారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రతి బాధ్యత కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం అందించేందుకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని వారికి మంత్రి కొండా సురేఖ భరోసా కల్పించారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## 40 వ డివిజన్లో భారీ వర్షాల కారణంగా పునరావాస కేంద్రాము లో నిరాశ్రయులైన ఉన్న ప్రజలకి.

నిత్యవసర వస్తువులు, జ్యోతిరావు పూలే ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు నీళ్లు అందించిన.స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల ఇండ్లలోకి వర్షపు నీరు వచ్చి నిత్యవసర వస్తువులు ఫర్నిచర్, బట్టలు అన్నియు కొట్టుకుపోవడం వలన వారు నిరాశ్రయులైనందున ప్రభుత్వము ఆధ్వర్యంలో పునరావాస కేంద్రము ఏర్పాటు చేయడం జరిగిందని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. గురువారం రోజున మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు టిఫిన్లు భోజనములు పంపినందున స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి వడ్డించినారు. అలాగే డివిజన్లోని జ్యోతిరావు పూలే ఆశ్రమ పాఠశాల లో వర్షం వలన కరెంటు ఫీజు కట్ అయినందున వారికి నీరు రాలేదు ఆ పాఠశాలలో 800 మంది విద్యార్థులు ఉన్నందున నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ప్రిన్సిపాల్ అంజిరెడ్డి తెలియజేయగానే కార్పొరేటర్ మరుపల్ల రవి స్పందించి ఒక వాటర్ ట్యాంకును పంపించడం జరిగింది ట్యాంకర్ తో వచ్చిన నీటితో విద్యార్థులు ఉపయోగించుకున్నారు ఇట్టి పునరావాస కేంద్రంలో డీకే నగర్ బిఆర్ నగర్ ఎన్ ఎన్ నగర్ మల్లు స్వరాజ్ నగర్ లోని ప్రజలు ఉన్నారు ఇట్టి కార్యక్రమంలో 32 డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి సిపిఎం జిల్లా నాయకులు సింగారపు బాబు, స్థానికులు హసన్, లక్ష్మీనారాయణ, చీర కవిత, జవాన్ కృష్ణ ,ఆదామ్ లు ఉన్నారు.



# 'ముంతా' తుఫాను విలయం అన్నదాతల కన్నీరు

## యుద్ధ ప్రాతిపదికన సాయం చేయాలని సిపిఎం అత్యవసర డిమాండ్

**ముదిగొండ, అక్టోబర్ 30,నీలగిరి వార్త :**

ప్రకృతి రోషానికి బలైన రైతన్నలు నిస్సహాయ స్థితిలో ఉన్నారు. ఖమ్మం జిల్లాలో ముదిగొండ మండలాన్ని అతలాకుతలం చేసిన 'ముంతా' తుఫాను కారణంగా కోత దశలో ఉన్న వరి, మిర్చి, పత్తి పంటలు నీటమునిగి నష్టపోయాయి. కష్టపడి పండించిన పంటలు నీటిలో కొట్టుకు పోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు ఆర్థిక సాయం అందించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది.

**క్షేత్రస్థాయి పరిశీలనలో సిపిఎం.**

ముదిగొండ మండలం గోకినపల్లి, వెంకటాపురం గ్రామాల్లో పంట నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన సిపిఎం పార్టీ బృందం, మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు నేతృత్వంలో రైతులతో మాట్లాడింది.

రైతులు అప్పులు చేసి, ఒక్క ఎకరానికి కనీసం 20,000 పెట్టుబడి పెట్టి పంటలు పండించారని, కానీ తుఫాను వారి చెమట చుక్కలన్నీ వృథా చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు."రైతు కష్టం, చెమట చుక్కే దేశానికి బలం. ప్రభుత్వం మాటలు కాదు, తక్షణ చర్యలు చేపట్టి రైతుల భుజాన నిలబడాలి" అని మడుపల్లి గోపాలరావు అన్నారు.

**పంటల వారీగా నష్టపరిహారం డిమాండ్.**

సిపిఎం పార్టీ ప్రభుత్వం తక్షణం యుద్ధ ప్రాతిపదికన పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేసింది. నష్టపరిహారం ఇలా ఇవ్వాలని వారు కోరారు:

**పంటక్వింటాలుకు డిమాండ్ చేసిన పరిహారంవివరణ.**

వరి 2,500 చేతికి రాకుండా



పోయిన ప్రధాన పంట. మిర్చి 20,000 అధిక పెట్టుబడి పెట్టిన వాణిజ్య పంట. పత్తి 10,000 భారీగా తడిసి నాణ్యత కోల్పోయిన పంట.

**సిపిఎం నేతల సంఘీభావం.**

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, నాయకులు టిఎస్ కళ్యాణ్, వేల్పుల భద్రయ్య, కోలేటి ఉపేందర్, కందుల భాస్కరరావు, పయావుల పుల్లయ్య, తొత్తి రమేష్, బొడ్డు శీను తదితరులు పాల్గొన్నారు.రైతులకు ఐకమత్యం తెలియజేసిన వారు, "ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడకపోతే సిపిఎం పార్టీ తీవ్ర ఉద్యమానికి సిద్ధమవుతుంది" అని హెచ్చరించారు.

## ముంపు ప్రాంత ప్రజలకి నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన

కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు కరాటే ప్రభాకర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బుధవారం తుఫాన్ కారణంగా కుండపోతగా కురిసిన వర్షంతో వరంగల్ నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి ముంపు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండడంతో ప్రజలు త్రివ ఇబ్బందులకు గురి అవుతున్న సంగతి తెలుసుకొని మానవత దృక్పథంతో వరంగల్ నగర రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కరాటే ప్రభాకర్ ముంపు ప్రాంతాల పర్యటించి ప్రజలకి నిత్యవసర వస్తువులు అందజేసి వారికి ధైర్యం చేకూర్చారు.



## మున్నేరు పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- తహశీల్దార్ సునీత ఎలిజిబెత్ హెచ్చరిక

**ముదిగొండ, అక్టోబర్ 30, నీలగిరి వార్త:**




ముదిగొండ మండలంలోని మున్నేరు పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ సునీత ఎలిజిబెత్ సూచించారు.ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా మున్నేరు వాగులో వరద ప్రవాహం తీవ్రంగా పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రజలు మున్నేరు వైపు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లవద్దని ఆమె హెచ్చరించారు.పెద్దమండవ, గంధసిరి గ్రామాల ప్రజలు వరద ప్రభావం పూర్తిగా తగ్గేంతవరకు ఇసుక తవ్వకాలు చేయొద్దని, అలాగే పరివాహక గ్రామాల జాలర్లు చేపల వేటకు వెళ్లకూడదని సునీత ఎలిజిబెత్ సూచించారు.మండల పరిధిలో ఏదైనా ప్రమాదం లేదా అత్యవసర పరిస్థితి చోటుచేసుకున్న వెంటనే అధికారులకు సమాచారం అందించాలని, ప్రజలు ప్రభుత్వం, అధికార యంత్రాంగానికి సహకరించాలని ఆమె కోరారు.

## గోపాల్పూర్ చెరువు కోత కారణంగా మునిగిన కాలనీలను పరిశీలించిన

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలోని గోపాల్పూర్ చెరువు కోత కారణంగా వివేక్ నగర్, అమరావతి నగర్ తదితర కాలనీలు నీట మునిగిన నేపథ్యంలో నేడు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు క్షేత్రస్థాయిలో పరిస్థితులను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా నీటమునిగిన ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి తగిన ఆహారం, త్రాగునీరు అందజేయాలని హన్మకొండ కలెక్టర్ తో ఫోన్ లైన్ లో మాట్లాడి సహాయక చర్యలు అందించాలని పలు శాఖల అధికారులతో ఎప్పటికీ అప్పుడు సహాయక చర్యలు చేపడుతూ పర్యవేక్షణలో ఉండాలని ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి చేశారు.మొంథా తుఫాను ప్రభావంతో అకాల వర్షాల కారణంగా ప్రజల ఆస్తి నష్టం జరగడం దురదృష్టకరమని ఆయన తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సహాయాన్ని అందించే దిశగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే నాగరాజు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్, డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి పూర్ణచందర్, అనిత, చింత రమేష్ తో పాటు డివిజన్ నాయకులు వివిధ కాలనీ వారు తదితరులు ఉన్నారు.



## తుఫాన్ నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అండ: ఏఓ సరిత భరోసా

**ముదిగొండ, అక్టోబర్ 30, నీలగిరి వార్త.**

ముదిగొండ మండలంలో ఇటీవల వచ్చిన తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని మండల వ్యవసాయ అధికారిణి (ఏఓ) సరిత హామీ ఇచ్చారు. గురువారం నాడు, ఏఓ సరిత, ఏఈఓ మౌనికతో కలిసి గోకినపల్లి, ముదిగొండ, మేడేపల్లి గ్రామాలలో పర్యటించారు.తుఫాన్ దెబ్బకు వరి, పత్తి పంటలు ఏ విధంగా దెబ్బతిన్నాయో స్వయంగా పరిశీలించారు.నష్టపోయిన రైతులను కలిసి, వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అంచనా నివేదిక తయారు చేసి, దాని ఆధారంగా తగిన పరిహారం అందిస్తామని తెలిపారు. రైతులు నిరాశ పడకుండా, ప్రస్తుతం మిగిలిన పంటలను కాపాడుకోవడానికి అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.



## మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించిన.

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి .

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గురువారం నడికుడా మండలం ముస్తాలపల్లి గ్రామం దర్గా వద్ద దామెర మండలం పసరగొండ క్రాస్ వద్ద ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలో మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి పత్తి పంటలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంట నష్టానికి గల కారణాలను రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టితో ప్రతి రైతు యొక్క నష్టపోయిన పంట నష్టంను అంచనా వేయాలని ఆదేశించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఆరుగాలం కష్టించి రైతు సాగు చేసి, పండించిన పంట చేతికి వచ్చే దశలో రైతులు నష్టపోయి మొంథా తుఫాన్ ప్రభావంతో బాధపడుతున్నారని నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.



## ఆశ్రయం పొందుతున్న బాధితులకు మౌలిక వసతులు కల్పించాలీ

నగర మేయర్ గుండు సుధారాణి.

కమిషనర్ తో కలిసి హనుమకొండ లోని పునరావాస కేంద్రాల సందర్శన

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరద ప్రభావం వల్ల హనుమకొండ వరంగల్ ప్రాంతాలలో బల్దియా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న బాధితులకు మౌలిక వసతులు అందించాల్సిన అవసరం ఉందని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.గురువారం హన్మకొండ పరిధి లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలైన గోపాల్ పూర్, అమరావతి నగర్ సమ్మయ్య నగర్, టివి టవర్ కాలనీ, శాంతి నగర్, వాజ్ పేయి కాలనీ ప్రాంతాల్లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి సందర్శించి బాధితులకు బరోసా కల్పించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తుఫాన్ దృష్ట్యా బల్దియా పరిధిలో హనుమకొండలో 4 వరంగల్ పరిధి లో 9 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి సుమారు 3 వేల మంది బాధితులకు మంచి నీరు ఆహారం తో పాటు రక్షణ కోసం దుప్పట్లను మెడికల్ క్యాంప్ లను ఏర్పాటు చేశామని వరద ఉధృతి పూర్తి గా తగ్గిపోయేవరకు గృహాలకు వెల్లవద్దని ప్రభుత్వ పరం గా అన్ని వసతులు అందిస్తామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భం గా మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు సిరంగీ సునీల్ కుమార్ సోధా కిరణ్ ఎస్ ఈ సత్యనారాయణ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ రవికుమార్ డి ఈ రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.




## మానవత్వం చాటుకున్న సిపిఎం నాయకుడు బండి రమేష్

**ముదిగొండ, అక్టోబర్ 30, నీలగిరి వార్త:**

మానవత్వం అంటే ఏమిటో చాటిచెప్పిన ఘటన ముదిగొండ మండలం చిరుమర్రి గ్రామంలో చోటుచేసుకుంది. చిరుమర్రి గ్రామానికి చెందిన పేద దళిత వృద్ధుడు పాతకోటి పుల్లయ్య (65) అనారోగ్యంతో గురువారం మరణించారు. కుటుంబసభ్యులు ఎవరూ లేని పరిస్థితిలో ఆయన అంత్యక్రియలు నిర్వహించేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో సిపిఎం నాయకులు మానవత్వం చాటుకున్నారు.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ స్వయంగా ముందుకు వచ్చి, పుల్లయ్య మృతదేహాన్ని తన భుజాలపై మోసి దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కోలేటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. మృతుడు పుల్లయ్యకు మరదలు కూతురు ఉమ తలకొరివి పెట్టింది.కుల మతాలకు అతీతంగా నిండుమనసుతో మానవత్వాన్ని చూపిన బండి రమేష్ చర్యపై గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు. "ఈ రోజుల్లో బంధాలు, బంధుత్వాలు క్షీణిస్తున్న తరుణంలో మనిషితనం ఇంత గొప్పదని నిరూపించారు" అంటూ గ్రామ ప్రజలు అభినందించారు.



## పాఠశాలల సమీపంలో గుట్కా, అంబర్ విక్రయిస్తే కఠిన చర్యలు ముదిగొండ పోలీస్ హెచ్చరిక

**ముదిగొండ, అక్టోబర్ 30, నీలగిరి వార్త:**

పాఠశాలలు, కళాశాలల సమీపంలో గుట్కా, అంబర్, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.సీఐ మురళి ఆదేశాల మేరకు ఎస్సై హరిత, ఎస్సై కృష్ణ ప్రసాద్ ముదిగొండ ప్రభుత్వ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిసర దుకాణాలను తనిఖీ చేసి, దుకాణదారులకు స్పష్టంగా సూచనలు చేశారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండేందుకు సమాజం అంతా అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు.కళాశాల, పాఠశాలల సమయాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరికైనా అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. విద్యార్థినుల భద్రత కోసం పోలీసులు నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని తెలిపారు.



# డిసిసి పదవి పండ్ల రాజుకు దక్కేనా ? షబ్బీర్ అలీ కి నమ్మినబంటు..

**బీసీ బిడ్డకు డిసిసి పీటం ఇవ్వాలని డిమాండ్..నాలుగు దశాబ్దాల నాయకుడు పండ్లరాజు. కరుడుగట్టిన కాంగ్రెస్ వాది. పార్టీని నమ్ముకున్న సైనికుడు.. ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి రాష్ట్రస్థాయి పదవులు... కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో కూడా పార్టీ మారని నాయకుడు..**

ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త..

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు ఎన్నిక సందర్భముగా గత నెల రోజుల నుండి ఢిల్లీ నుండి ఐక్యమాండ్ ఆదేశాలు మేరకు పంపినటువంటి నాయకులు కామారెడ్డి జిల్లాలో గ్రామస్థాయి. మరియు మండల స్థాయి. నియోజకవర్గం. మరియు జిల్లాస్థాయి నాయకులను ఢిల్లీ పెద్దలు కలసి వారి వారి అభిప్రాయాలను సేకరించారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఒకసారి ఆలోచించాలి. కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గా ఉన్నటువంటి పండ్ల రాజు విద్యార్థి దశ నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ జెండా నే మోసినాడు తప్ప ఇతర పార్టీలు ఎన్ని వచ్చిన ఎంతమంది పిలిచిన తాను నమ్మిన పార్టీ కాంగ్రెస్ పార్టీ మరియు నా నాయకుడు షబ్బీర్ అలీ అనేవాడు తప్ప ఇతర పార్టీలకు వెళ్లలేదు. నేడు ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకుడు బిసి బిడ్డ అయిన పిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు కామారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ పండ్ల రాజు కూడా ఒకేసారి రాజకీయ రంగం ప్రవేశం చేసి ఈరోజు కాంగ్రెస్ పార్టీలో కరుడుగట్టిన నాయకులు. మహేష్ కుమార్ గౌడ్ కు అదృష్టం కలిసొచ్చి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైనారు. మరియు నేడు పండ్ల రాజు అదే స్థాయిలో ఉండే నాయకుడు కామారెడ్డి పట్టణ టౌన్ అధ్యక్షుడిగా పనిచేస్తున్నాడు. కావున కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఒకసారి ఆలోచించాలి. కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ మరి ఆ యొక్క డిక్లరేషన్ కు కట్టుబడి కామారెడ్డిలో బీసీ బిడ్డ అయినటువంటి 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నటువంటి పండ్ల రాజుకు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని బీసీ నాయకులు మరియు వివిధ నియోజకవర్గ నాయకులు గుసగుసలాడుతున్నారు. గతంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా లో మరియు ఉమ్మడి సదాశివ నగరం మండలం మండల పరిషత్ అధ్యక్షునిగా చేసినటువంటి అనుభవం మరియు అందరి ఎమ్మెల్యేలతో పాటు సామాన్య కార్యకర్త వరకు గుర్తించ గలిగిన నాయకుడు పండ్ల రాజు.

కాంగ్రెస్ పార్టీలో ఎవరికి కష్టం వచ్చినా ఎదురు ఉండి పోరాడే నాయకుడు పండ్లరాజు. కావున ఢిల్లీ పెద్దలు మరియు రాష్ట్ర నాయకులు ఒకసారి నిజమైన కాంగ్రెస్ నాయకునికి అవకాశం ఇచ్చినట్లయితే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో మరియు మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.



నాలుగు దశాబ్దాల నాయకునికి అధ్యక్ష పదవి ఇస్తారా. లేదా పార్టీ మార్చి వారి స్వలాభం కోసం చూసుకునే నాయకులకు పదవి ఇస్తారా. చూడాలి మరి ఎవరికి వరిస్తుందో అన్ని కార్యకర్తలు ఇది చూస్తున్నారు.

# 14 వ వార్డులో సొంత నిధులతో ఇరవై వీధి దీపాల ఏర్పాటు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని 14 వ వార్డులోని వీధి దీపాలు లేక ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యను గమనించి టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, వెంటనే తన సొంత (20వేలు) నిధులతో 14 వ వార్డులోని వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది. అందుకు 14వ వార్డ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, నర్సింలు, గంగారాం, శ్రీనివాస్, రాజేందర్, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ,పారిశుద్ధ్య పనుల తీరు పరిశీలన

**-మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల తీరు పై ఆరా - జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

వర్షాల కారణంగా పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులు ప్రభావితమవుతున్న నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలో రాజంపేట పారిశుద్ధ్య పనుల తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు.మురుగు నీటి పారుదల, చెత్త సేకరణ, రోడ్ల శుభ్రత వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా నీటి నిల్వలు లేకుండా చూడాలని, చెత్తను సమయానికి తరలించడంతో పాటు, శానిటేషన్ వర్కర్లు పర్యవేక్షణలో ఉండేలా చూడాలని సూచించారు. "వర్షాకాలంలో వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పారిశుద్ధ్యం అత్యంత ప్రాధాన్యత కలిగినదని అధి కారు లు, మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరును పరిశీలించారు. అనంతరం రాజంపేట లో లబ్దిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల పురోగతిని పరిశీలించి, మాట్లాడుతూ నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని ,త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేల లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, మార్క్అవుట్ అయిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకొని వంద శాతం మార్క్అవుట్ పనులు పూర్తి చేయాలని, బేస్ మెంట్, రూఫ్ , స్లాబ్ స్థాయిల వారీగా పూర్తి అయిన పనులకు సంబంధించి లబ్ధిదారుల ఖాతాలలో బిల్లులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ గృహ నిర్మాణాలు పరిశీలిస్తూ లబ్ధిదారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులు ఇంటి నిర్మాణాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినప్పటికీ నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులను ప్రోత్సహించి, త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు. తదుపరి సారంపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారుడి ఇంటి నిర్మాణం భూమిపూజ లో పాల్గొన్నారు. కమిటీ సభ్యులతో సమావేశమై, ఇండ్ల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఇంకా అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసిన పక్షంలో వారికి కూడా శాంక్షన్ మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో ఫైనాన్షియల్ గా ఇబ్బందులు తలెత్తితే ఐకెపి ద్వారా మహిళా సంఘాల ద్వారా బ్యాంక్ రుణాలు ఇప్పించి లబ్దిదారులకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మదన్మోహన్ , పి.డి. హౌసింగ్ జైపాల్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. రాజేందర్ రెడ్డి , డిప్యూటీ తహశీల్దార్, ఆర్.ఐలు, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.








# కల్లాలలో తడిచిన వరి రైతులను పరామర్శించిన బిజెపి మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాలలో నిన్నటి రోజున కురిసినటువంటి భారీ వర్షాలతో వరి కొనుగోలు సందర్శించి కల్లాలలో తడిచిన వడ్ల రైతులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ రూరల్ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది రోజుల క్రితం కొనుగోలు ఈ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు ఒక్క క్వింటాల్ వడ్లను కూడా కొనలేదన్నారు. తక్షణమే ఈ కొనుగోలు కేంద్రాలలో ఉన్న ప్రతి గింజను మ్యాచర్ తో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని ఈ అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చేయాలని భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య పల్లికొండ నారాయణ సోషల్ మీడియా కన్వీనర్ చింతకుంట గౌతమ్ బూత్ అధ్యక్షులు ఆడెపు విజయ్ ఆది జలంధర్ నల్ల వెంకట్ రెడ్డి కల్లెడ్ల నరేష్ బుర్ర వినోద్ బిజెపి నాయకులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొనడం జరిగింది.





# కపిల్ బాల కుటీర్ సి సి ఐ హోమ్ లో స్వచ్ఛభారత్ ....

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:

కరీంనగర్ పట్టణం లోని కపిల్ బాల కుటీర్ సీసీఐ హోమ్ లో గురువారం రోజున స్వచ్ఛభారత్ కార్యక్రమం జరిగింది. అంతకుముందు సీసీఐ హోను సిడబ్ల్యుసి మెంబర్ కళింగ శేఖర్ , డిసిపిఓ పర్వీన్ , డి సి పి యు పూదరి శాంత లు సందర్శించి , మేనేజ్మెంట్ కమిటీ మీటింగ్ లో పాల్గొని సీసీఐ హోమ్ నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆశ్రమంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ హోమ్ లో ఉంటున్న విద్యార్థిని విద్యార్థులు మన చుట్టూ ఉన్న ప్రాంతాలను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని , అనారోగ్యం దరిచేరదన్నారు. ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న పిల్లలందరూ లక్ష్యంతో చదువుకొని ఉన్నత స్థితికి రావాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో కపిల్ బాలకుటీర్ ఉపాధ్యక్షులు రాజారెడ్డి, ఇంచార్జ్ వకుళాదేవి , కృష్ణవేణి, శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇల్లరికం అల్లుడు ఆత్మహత్య

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



అత్త, మామల వేధింపులు భరించలేక ఇల్లరికం అల్లుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కామారెడ్డి మండలం ఉగ్రవాయి మైసమ్మ ఆలయం షెడ్డులో గురువారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. పాల్వంచ మండలం వాడి గ్రామానికి చెందిన అన్వేష్ రెడ్డి (30) ఐదేళ్ల క్రితం మాచారెడ్డి మండలం ఘన పూర్ గ్రామానికి ఇల్లరికం వెళ్ళాడు. గురువారం ఉదయం ఉగ్రవాయి కట్ట మైసమ్మ ఆలయం వద్ద గల షెడ్డులో అన్వేష్ రెడ్డి తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అన్వేష్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్న స్థలంలో సూసైడ్ నోట్ లభించింది. అందులో అత్తమామలు వేధిస్తున్నారని, అందుకే ఆత్మహత్య చేసుకుంటున్నట్టు పేర్కొన్నాడు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నవంబర్ 1న చలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి

**సుప్రీం చీఫ్ జస్టిస్ పై దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలి**

**వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై దాడిని ఖండిస్తూ నవంబర్ 1న తలపెట్టిన చలో హైదరాబాదును ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హైకోర్టు మాజీ జిపి, బార్ కౌన్సిల్ మెంబర్, మాదిగ లాయర్ ఫెడరేషన్ జాతీయ బృందం న్యాయవాదులు గురువారం వేములవాడ బార్ అసోసియేషన్ కు విచ్చేసి చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని కోరడం జరిగిందని, వారి విజ్ఞప్తి మేరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు మాజీ జిపి బైరపాక జయకర్, మాదిగ లాయర్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వివి రత్నం వేములవాడ న్యాయవాదులు పొత్తూరు అనిల్ కుమార్ గుండ రవి నక్క దివాకర్ బొడ్డు గంగరాజు బీమా మహేష్ బాబు గుడిసె సుదర్శన్ పొత్తూరు మల్లేశం తదితరులున్నారు.



# అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి**

**బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ డిమాండ్**

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:

బుధవారం కురిసిన అకాల వర్షానికి మండలంలో నష్టపోయిన రైతులను యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలని బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో కొట్టుకుపోయిన ధాన్యాన్ని పరిశీలించి, పై నుండి వస్తున్న వాగు ఉధృతి పెరగడంతో మార్కెట్ యార్డులోకి కూడా నీళ్లు వచ్చి రైతుల ధాన్యం మొత్తం కొట్టుకపోవడంతో రైతులు విలపించగా వారిని ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలని, మండలంలో పలు గ్రామాల్లో చేతికొచ్చిన పంట నీట మునగడంతో చాలామంది రైతులు నష్టపోయారని వారికి ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజేపి రైతుల పక్షాన ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు.



# అత్యాచారం కేసులో నిందితుడి అరెస్ట్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మహిళను అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్ట్? చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఎస్పీ కార్యాలయం నుండి వివరాలు వెల్లడించారు. ఎస్పీ రాజేష్? చంద్ర శుక్రవారం మీడియాకు పూర్తి వివరాలు తెలియజేయనున్నారు. పాల్వంచ మండలం ఫరీద్?పేట గ్రామానికి చెందిన ఓ మహిళ ఈనెల 26న అత్యాచారానికి గురైన విషయం తెలిసిందే. అదే గ్రామ శివారులో ఉన్న రైస్?మిల్లులో పనిచేసే బీహార్ కార్మికుడు మహిళపై అత్యాచారానికి ఒడిగట్టాడు. అనంతరం అక్కడి నుంచి పారిపోయాడు. అత్యాచారానికి గురైన మహిళను స్థానికులు గుర్తించి ఆమెను చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు నిందితున్ని పట్టుకోవడం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సదరు నిందితుడిని గురువారం మహారాష్ట్రలోని గొండ్యా జిల్లాలో పోలీసులు అరెస్ట్ చేశారు.

# 2.50 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది

### కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీకి చెందిన ఎండి రజాక్ కొడుకు ఎండి జహీర్ ఖాన్ అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా వైద్యులను ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి 2,50,000 రూపాయల ఎల్ఓసి ని మంజూరు చేయించారు. ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు రజాక్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంట్లో దొంగతనం చేసిన నిందితునికి జైలు శిక్ష విధింపు

### - నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఫిర్యాదుదారుడు సిద్ధగారి పర్వయ్య, తండ్రి: వెంకయ్య, మాల్తుమ్మెద గ్రామం. తన వ్యవసాయ భూమి అమ్మి, అందిన మొత్తంలో నుంచి ?1,40,000 తన ఇంట్లోని బీరువాలో ఉంచాడు. తన అత్త అనారోగ్యంతో ఉన్న కారణంగా, కుటుంబ సభ్యులతో కలిసి తేది. 22.09.2020 నాడు ఇంటికి తాళం వేసి అత్తగారింటికి వెళ్లి, 24.09.2020 న తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి, బీరువా తెరచి అందులో ఉన్న డబ్బును గుర్తు తెలియని దొంగలు దొంగతనం చేసినట్లు గుర్తించారు. ఇట్టి దొంగతనంపై తేది 25.09.2020 నాడు నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరిశోధనలో భాగంగా కాలనీవాసులను విచారించినప్పటికీ ఎలాంటి ఆధారాలు లభించలేదు. అనంతరం చుట్టుపక్కల ప్రాంతంలోని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించగా లభించిన ఆధారాల ప్రకారం, ఫిర్యాదుదారుని ఇంటి ప్రక్కన నివసించే పాత నేరస్తుని అయిన పట్నం సాయిలు తండ్రి పోచయ్యపై అనుమానం వచ్చి విచారించగా, ఆయన నేరానికి సంబంధించిన విషయాలు వెల్లడించడంతో నిందితునిగా గుర్తించి అరెస్టు చేయడం జరిగింది. ఈ విషయములో నేరస్తునిపై కోర్టులో అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్ష్యాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని ఎల్లారెడ్డి జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి యం. సుష్మ నిందితునికి 6 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది.. పోలీస్ తరఫున వాదన వినిపించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. రామకృష్ణ, ఈ కేసును సరియైన పద్ధతిలో విచారణ చేసిన అప్పటి నాగిరెడ్డిపేట్ ఎస్‌హెచ్ఓ యం. రాజయ్య, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. రాజశేఖర్, ప్రస్తుత ఎస్‌హెచ్ఓ ఐ ఎ. భార్గవ్ గౌడ్, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై రామేశ్వర్ రెడ్డి, సీడీఓ



యస్. వినోద్ కుమార్ లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# నిజామాబాద్ జిల్లాలో అకాల వర్షాల పంట నష్టం

### - బిజెపి నేతల విజ్ఞప్తి.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గురువారం సాయంత్రం బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి ఆధ్వర్యంలో బిజెపి బృందం జిల్లా కలెక్టర్‌ను కలిసింది. ఈ సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, పసుపు బోర్డు జాతీయ చైర్మన్ పల్లె గంగారెడ్డి పాల్గొన్నారు. వర్షాల ప్రభావంతో కోసిన ధాన్యం తడిసి రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభమవడం, వడ్ల కుప్పలను లేపకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బిజెపి నేతలు తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించి కనీస మద్దతు ధర వద్ద తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి సీజన్‌లో రైతులకు టార్పాలిన్లు ఉచితంగా అందించాలి అని విజ్ఞప్తి చేశారు.



# శ్రీశ్రీశ్రీ మధ్వీరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి కాలాజ్ఞానీ కూలిన స్వగృహాన్ని పునర్నిర్మించాలని విజ్ఞప్తి

### ఇరు రాష్ట్రాల సీఎంలు పాత జ్ఞాపకాలు చెరిగి పోకుండా పునర్నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి పొలాస నరేందర్ మాజీ అధ్యక్షులు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం తెలంగాణ రాష్ట్రం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మొంథా తుఫాన్ ప్రభావంతో భారీగా కురిసిన వర్షాలకు,కడప జిల్లాలోని కంది మల్లయ్య పల్లిలో బుధవారం రాత్రి కాలాజ్ఞాని సంఘ సంస్కర్త ఇరురాష్ట్రాల భక్తుల ఆరాధ్యదైవమైన శ్రీశ్రీశ్రీ మధ్వీరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి స్వగృహం నెల మట్టం కావడంతో ఇరు రాష్ట్రాల్లో ఉన్న భక్తులకు ఎంతో బాధను కలిగించిందని మట్టి పలక రాయిలతో చెక్కల కట్టే స్థంబాల ఆధారంతో సుమారు 360 ఏండ్ల క్రితం నిర్మించడం జరిగిందనీ భారీ వర్షాలతో చెక్క స్థంబాల కుంగి పోవడంతో గృహం నెలమట్టమయిందని అక్కడి గ్రామస్తులు చెబుతున్నారని పొలాస నరేందర్ తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు అన్నారు. కడప జిల్లా కంది మల్లయ్య పల్లి లోని శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి వారి మటానికి ఉమ్మడి రాష్ట్రాలనుండి విశ్వబ్రాహ్మణులే కాకుండా కుల, మత,వర్గ,వర్ణ,విబేధాలు లేకుండా, అన్ని మతాలవారు,అన్ని వర్గాలవారు శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయాన్ని దర్శించుకొని,మొక్కులు తీర్చుకొని, పూజలను నిర్వహించి,అక్కడనే ఉన్న బ్రహ్మేంద్ర స్వామి వారి గృహాన్ని దర్శించుకొని తరించి వెళుతుంటారని,అలాంటిది భారీ వర్షాల కారణంగా బ్రహ్మేంద్ర స్వామి వారి స్వగృహం నేలమట్టం కావడంతో భక్తులు చింతిస్తున్నారని నరేందర్ అన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారు భూతా భవిష్యత్తు,వర్తమానం గురించి సుమారు 400 ఏండ్ల క్రితమే సమాజానికి బోధించిన మహనీయుడు,గొప్ప సంఘ సంస్కర్త అని,ప్రపంచంలో ఇప్పటి వరకు భవిష్యత్లో జరిగేది జరుగబోయేధాని గురించి వివరంగా స్పష్టంగా తెలియజేసిన మహనీయుడు బ్రహ్మం స్వగృహం ఎప్పటికీ, శాశ్వతంగా,బావి తరాల వారి దర్శనార్థం, జ్ఞాపకార్థంగా ఉండాల్సిందిగా ఇరురాష్ట్రాల భక్తులు కోరుకుంటున్న దృష్ట్యా,ప్రాంతీయ



బేధాలు చూపకుండా,బ్రహ్మం గారు అందరి వారీగా భావించి తక్షణమే ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రి వర్యులు చొరవ చూపి,ప్రత్యేకమైన నిధులు కేటాయించి, చరిత్రలో నిలిచి పోయే విధంగా బ్రహ్మేంద్ర స్వామి వారి గృహానికి వాడిన వస్తువులను వాడుతూ,భక్తుల మనో భావాలు దెబ్బతినకుండా,పాత జ్ఞాపకాలు చెరిగి పోకుండా,తిరిగి గృహాన్ని నిర్మించాలని ఇరురాష్ట్రాల సీఎంలను తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.

# చీఫ్ జస్టిస్ గవాయిపై జరిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..

### తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు క్యాదాసి ప్రభాకర్,

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గోవాయ్ పైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు భారత న్యాయ వ్యవస్థ గౌరవం స్వాతంత్ర్యం ప్రజాస్వామ్యం విలువల పై దాడి అని మేము భావిస్తున్నాం. న్యాయ మూర్తు లపై ఇలాంటి అనుచిత చర్యలు హింసాత్మక ప్రవర్తనలను మాటలు దాడులు భారతదేశ ప్రజాస్వామ్య ఆత్మను దెబ్బతీస్తాయి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిష్టించిన రాజ్యాంగం మనకు చట్టపరమైన న్యాయ సమానత్వం స్వేచ్ఛ అనే విలువలను ఇచ్చింది ఆ విలువలను ఆధారంగా నడుస్తున్న దేశ అత్యున్నత న్యాయస్థానంలో ఇలాంటి అప్రజాస్వామ్య చర్యలు జరగడం అత్యంత విచారకరం మరియు అపహాస్యకరం, న్యాయమూర్తుల గౌరవం కాపాడడం న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యాన్ని రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత మనదేశంలో చట్టానికి మించి ఎవరూ లేరనే సూత్రాన్ని మనం నిలబెట్టుకోవాలి, ఈ ఘటనలో పాల్గొన్న వారి పైన ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం, అదే సమయంలో దేశ యువతకు పిలుపునిస్తున్నాం అసంతృప్తిని హింస మార్గం ద్వారా కాదు, ఆలోచన చర్చ చట్టబద్ధత మార్గాల ద్వారా వ్యక్తం చేయండి, ఇదే అంబేద్కర్ మార్గం ఇదే ప్రజాస్వామ్య మార్గం,, అని ప్రభాకర్ అన్నారు.

# వేములవాడ గోశాలలో ఘనంగా గోపాష్టమి

### విశ్వహిందూ పరిషత్ గడప కిషోర్ రావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని స్థానిక గోశాలలో గోపాష్టమి ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా గోమాతలకు పూజ జరిపి గోగ్రాసం పెట్టి అనంతరం ముఖ్య వక్త రాష్ట్ర బజరంగ్దళ్ కన్వీనర్ శివరాములు మాట్లాడుతూ ద్వాపర యుగంలో బాలకృష్ణుడు 5 సంవత్సరాల వయసులో తండ్రి ఆజ్ఞతో సోదరుడు బలరాములతో కలిసి గోవుల రక్షణ కోసం మొదటిసారిగా గోవుల మందను తోలుకొని అడవికి వెళ్ళిన రోజు శ్రీకృష్ణ పరమాత్మ గోపాలుడుగా మారిన రోజు కార్తీక శుద్ధ అష్టమిని కావున ప్రతి సంవత్సరం గోపాష్టమి కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ జరుపుకుంటుందని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో గడప కిషోర్ రావు నాగుల రాము గౌరిశెట్టి శ్రీనివాస్ లక్ష్మణ్ సనుగుల భాస్కర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు



# బీసీ జిల్లా మహిళా అధ్యక్షురాలి నియామకం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలిగా బాజ లలితని నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సాప శివరాములు,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు నియామక పత్రం అందచేశారు. బిసి సంక్షేమ సంఘం మహిళా విభాగాన్ని క్షేత్ర స్థాయిలో బలోపేతమే లక్ష్యంగా మహిళా విభాగాన్ని పటిష్టం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.బీసీ బిల్లులో మిహిళలకు ప్రత్యేక కోటా కేటాయించాలని కోరారు.

# షబ్బీర్ అలీ కి మంత్రి పదవి ఇవ్వాలి

### - కామారెడ్డి జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకరించాలిలి

### - టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కి మంత్రి పదవిని ఇచ్చి కామారెడ్డి జిల్లా అభివృద్ధికి సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కామారెడ్డి అభివృద్ధి కోసం పాటుపడ్డ వ్యక్తి షబ్బీర్ అలీ అని 15 సంవత్సరాల నుండి కామారెడ్డి అభివృద్ధికి లేక ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని కనీసం విద్యార్థుల కోసం ఉన్నత విద్యాసంస్థలు లేనటువంటి జిల్లాగా కామారెడ్డి నిలిచిపో యిందని,అభివృద్ధి పనులకు నిధులు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్యలకు పరిష్కారం జరగాలంటే షబ్బీర్ అలీ కి మంత్రి పదవి ఇవ్వడం ద్వారానే కామారెడ్డి అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ కేంద్ర అధిష్టానం గుర్తించాలని,మంత్రి పదవి వచ్చే విధంగా ముఖ్యమంత్రి కృషి చేయాలని అన్నారు.

# కరుడుగట్టిన కాంగ్రెస్ వాది కాంపెల్లి సమ్మయ్య..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్మిక సంఘం నేత కాంపెల్లి సమ్మయ్యకు జిల్లా డి.సి.సి పదవి కేటాయించాలని మాదిగ సామాజిక వర్గం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సమ్మయ్య ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రజలు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ముందుండే సమ్మయ్య రాజకీయ నాయకులు అధికారం పొందడంలో క్రియాశీల పాత్ర పోషించారని అన్నారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన సమ్మయ్యకు పదవి కేటాయించి పెద్దలు మాట నిలబెట్టుకోవాలని తద్వారా కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసాల సంపత్, తుంగపిండి శంకర్, దాసరి ఎల్లారం, రాజానర్స్, వెంకన్న, గొల్లపల్లి ఓదెలు, గసిగంటి శంకర్ రవి, వేల్పుల కిరణ్, ముల్కల రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



# అవినీతి నిర్మూలన అందరి బాధ్యత

### - జిఎం రాధాకృష్ణ..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రిలోని వి.టి.సి కార్యాలయం కేంద్రంగా విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఉదయం నిర్వహించిన వారోత్సవాలలో జిల్లాలోని మందమర్రి, బెల్లంపల్లి, శ్రీరాంపూర్ ఏరియాల నుంచి సింగరేణి అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ పాల్గొన్నారు. జి.ఎం రాధాక్రిష్ణ మాట్లాడుతు కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆదేశాలతో దేశవ్యాప్తంగా వారం రోజుల పాటు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే సింగరేణిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఉత్తర్వులతో 1987లో సింగరేణి సంస్థలో నిఘా విభాగం ఏర్పడినట్లు తెలిపారు. సింగరేణి చీఫ్ విజిలెన్స్ అధికారి బి. వెంకన్న ఆధ్వర్యంలో విజిలెన్స్ విభాగం పనిచేస్తుందని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యోగులందరినీ చైతన్యపరిచి అవినీతి నిర్మూలనలో అందరినీ భాగస్వాములను చేయడం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో అవేర్నెస్ వీక్, కిషోర్ బగాడియో, బెల్లంపల్లి జిఎం విజయ భాస్కర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏ.జీ.ఎం కె. రాజేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో సంపద సృష్టించి ఇస్తానన్న 20 లక్షల ఉద్యోగాల ఊసేది ? రాజీవ్

**ఎమ్మిగనూరు అక్టోబర్ 30 (నీలగిరి వార్త)**

ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.60.000 ఉద్యోగాలలో కేవలం 16 వేల డీఎస్సీ ఉద్యోగాలకే పరిమితమయ్యాయి ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్నటువంటి 2.60.000 ఉద్యోగాలు పైన శ్వేత పత్రం విడుదల చేయాలి అని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజీవ్ డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు పట్టణంలోని 8వ వార్డ్ లో శాఖా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ఏఐవైఎఫ్ నాయకులు జి చిన్న అధ్యక్షత వహించడం జరిగింది. ముఖ్య నాయకులుగా పాల్గొన్న రాజీవ్ మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వానికి ఏ ఏ ప్రభుత్వ శాఖల్లో ఏ ఏ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి అనే అంశం పైన కూటమి ప్రభుత్వానికి క్లారిటీ లేదు అని వారు అన్నారు గత ప్రభుత్వం చేసినటువంటి తప్పే కూటమి ప్రభుత్వం కూడా చేస్తుందని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో సంపద సృష్టించి 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి యువతను మోసం చేసిందని అధికారం వచ్చాక 16 వేల డీఎస్సీ పోస్టులకే పరిమితమైందని. మిగతా గ్రూప్ 1 గ్రూప్ 2. గ్రూప్ 4 విద్య రంగ ఉద్యోగాలు పోలీస్ మరియు డిఫెన్స్ ఉద్యోగాల సంగతేంటి అని. ఉద్యోగాలైనా కల్పిస్తాం లేదా నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం ఈరోజు నిరుద్యోగులను పూర్తిగా మోసం చేసిందని వారు అన్నారు. యువత తమ డిగ్రీలను పూర్తిచేసుకుని కూలి పనులు చేసుకునే పరిస్థితి రాష్ట్రంలో




దాపరించిందని కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో వచ్చినటువంటి ఉద్యోగాలను భర్తీ చేయాలని లేదంటే గత ప్రభుత్వం పట్టినటువంటి గతే కూటమి ప్రభుత్వానికి కూడా పడుతుందని యువత పోరాటాలకు సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ 8 వ వార్డు నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా రాహుల్ ఉపాధ్యక్షులు సంతోష్ జీవన్ కార్యదర్శిగా జి చిన్న సహాయ కార్యదర్శి నవీన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి తారక్. మరియు 9 మంది శాఖ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# సొంత డబ్బులతో పలు అభివృద్ధి పనులు చేయించిన టిడిపి సీనియర్ నేత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో పలు అభివృద్ధి పనులను చేయించిన కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ గురువారం తన సొంత నిధులతో ఐ పంగిడి శ్రీ విజయ దుర్గ లారీ అసోసియేషన్ సైట్ పక్కన గల వీధి డ్రైనేజీ సమస్యలపై పలువురు టిడిపి సీనియర్ నాయకులు కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షుడు మరియు ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణకి తెలియజేయగా తన సొంత నిధులతో ఆ సమస్యల ను పరిష్కారం చేయడం జరిగింది అలాగే గతంలో కూడా పలుచోట్ల గుంతలు పడిన కొన్ని ముఖ్యమైన రోడ్లకి చట్రు వేసి లెవెల్ చేయడం మరియు వేస్ట్ వాటర్ రోడ్ల మీదకి వచ్చే వాటిని జెసిబి సాయంతో మరొక డ్రైన్ కి మళ్లించడం జరిగింది ఈ సందర్భంగా జొన్న బాలకృష్ణ ను గ్రామ నాయకులు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నాయకులు సిరి బొమ్మల నరేష్ కామన రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు

# ముందస్తు చర్యల వల్ల నష్టాన్ని తగ్గించగలవు ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మొంథా తుఫాన్ సందర్భంగా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడం వల్ల నష్టాన్ని తగ్గించగలగామని శాసనసభ్యులుముప్పిడివెంకటేశ్వరరావు అన్నారు. గురువారం కొవ్వూరు మున్సిపల్ కార్యాలయంలోఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారితో కలిసి మున్సిపల్ రెవిన్యూ విద్యుత్ పలు శాఖలు మరియు సచివాలయ సిబ్బంది, అధికారులు మరియు సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. శాసన సభ్యులు మాట్లాడుతూ మూడు రోజులుగా తుఫాన్ సందర్భంగా అన్ని శాఖలు కష్టపడి పని చేశారని ముందస్తు చర్యల వల్ల నష్టాన్ని తగ్గించగలగామని సచివాలయం పరిధిలో ఉన్న సమస్యలను గుర్తించి ఆ సమస్యలు పరిష్కారానికి అంచనాలు సిద్ధం చేయాలని, రాబోయే పుష్కరాలు దృష్టిలో పెట్టుకుని డ్రైనేజీ , శానిటేషన్ మరియు విద్యుత్ ఆధునికరణ మొదలగు అంశాలపై అంచనాల తయారు చేస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి నిధులు కేటాయించుకోవడానికి అవకాశం ఉంటుందని , ఆ దిశగా అందరూ కష్టపడి పని చేయాలని తుఫాన్ సందర్భంగా ఏర్పాటుచేసిన శిబిరాలలో ఆశ్రయం కల్పించి వారికి అన్ని వసతులు కల్పించామని, అలాగే వారు కూడా ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు పై సంతోషం వ్యక్త పరిచారని అన్నారు. వార్డులలో తుఫాను వెళ్ళిపోయిన తర్వాత శానిటేషన్ మరియు అనారోగ్యాలపై వచ్చు సమస్యలపై కూడా దృష్టి పెట్టి మరి కాస్త సమన్వయంతో పని చేయడం ద్వారా మనకు ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ప్రజలు గుర్తిస్తారని అన్నారు. తుఫాను కారణంగా ఎవరైతే తుఫాను బారిన పడ్డారు వారికి మనిషికి ?1000 కుటుంబానికి మూడు వేల రూపాయలు చొప్పున మరియు వారికి బియ్యము పప్పులు నెయ్యి మొదలగు నిత్యవసర సరుకులు ప్రభుత్వం ఇస్తుందని వాటిని వచ్చిన తర్వాత పారదర్శకంగా అందజేయాలని నిజమైన బాధితులకు అందేలా చూడాలని ఉద్యోగులను ఉద్దేశించి



అన్నారు. వచ్చే పుష్కరాలకు సాధ్యమైనంత వరకు మున్సిపాలిటీలోని అన్ని రోడ్లు సిసి రోడ్లు వేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుదామని మున్సిపాలిటీ సమస్యలు వార్డులోని సమస్యలను గుర్తించి వాటిపై ఉద్యోగులు అంచనాలు తయారు చేయాలని తుఫాను కారణంగా ఎలా సమన్వయంతో కష్టపడి పని చేసామో అదే విధంగా రాబోయే పుష్కరాల్లో కూడా సమన్వయంతో పనిచేసినట్లైతే పుష్కరాలు సక్సెస్ చేయగలమని మీకు ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురండి అని సాధ్యమైనంతవరకు వాటిని పరిష్కరించడానికి అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్ని అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# చెరువు ను తలపిస్తున్న తాళ్లపూడి మెయిన్ రోడ్డు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండల కేంద్రమైన తాళ్లపూడి మెయిన్ రోడ్ లో మురుగు నీరు బయటకు వెళ్లి మార్గం లేక వర్షం వస్తే చాలు రోడ్లన్నీ చెరువల్లా మారిపోతోంది. రెండురోజులుగా తుఫాన్ నేపధ్యం లో కురిసిన వర్షాలు కారణంగా మెయిన్ రోడ్ మొత్తం నీటితో నిండి పోయింది. కోనీళ్లుగా మైన్ రోడ్డు లో వుండే జనాభా, మార్కెట్ కోసం వచ్చే ప్రజలు రాక పోకలకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య పట్ల అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.



# మొంథా తుఫాన్ ఎఫెక్ట్ తో రైతుల విలవిల

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి తుఫాను ప్రభావం ఎక్కువ శాతం వ్యవసాయ పంటల పై చూపింది. దాదాపుగా 3000 ఎకరాల కు పైగా భారీ వర్షాల తాకిడి గురయ్యాయి. వరి, ఆరటి, మినుము పంటల రైతులు పరిస్థితి చాలా దయనీయంగా ఉంది, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎమ్యునరేషన్ చేయిస్తున్నారు. గ్రామాల వ్యవసాయ సహాయకులు ద్వారా పంటలను పరిశీలించి జాబితాలు తయారు చేయాలని ఆదేశించినట్లు వ్యవసాయాధికారిని రుచిత తెలిపారు. 2000 ఎకరాల వరి, 600 ఎకరాల మినుము, కూరగాయలు 700 ఏకరాలు అరటి పాడైందని అధికారుల అంచనాల ద్వారా తెలిసింది. కాగా వరి పండించిన రైతాంగం చేతికొచ్చిన పంట నీటి పాలైందని, తడిచిన ధాన్యం కొనే పరిస్థితి ఉండదని వేగేశ్వరపురం కి చెందిన రైతులు ఆందోళన చెందుతున్నారు.



# క్వారీలు, రసాయన కాలుష్యం అంశంపై కలెక్టర్ కీర్తి చేకూరి తక్షణ చర్యలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ. పంగిడి గ్రామ పరిసరాల్లో ఉన్న క్వారీలలో అక్రమంగా తవ్వకాలు జరిపి, 150 అడుగుల లోతు వరకు ఉన్న ఖనిజ సంపదను తవ్వి, ఆ క్వారీ గోతులను సట్రు మట్టితో పూడ్చకుండానే వదిలివేయడం, అలాగే ఆ గోతుల్లో చెత్త, కొన్ని పరిశ్రమల నుంచి వెలువడే కెమికల్స్‌ను వదలడం వలన పరిసర ప్రాంతాల్లో కాలుష్య సమస్యలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. ఈ విషయమై సామాజిక మాధ్యమాల్లో ప్రచురితమైన ప్రతికూల కథనాన్ని గమనించిన తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తక్షణమే స్పందించి చర్యలు ప్రారంభించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, జిల్లా మైన్స్ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. శంకర రావు లతో కూడిన బృందాన్ని క్షేత్రస్థాయిలో గురువారం పర్యటించారు. ఐ. పంగిడి గ్రామ పరిసరాల్లోని క్వారీలను పరిశీలించి, రసాయనాల వాసన, నీటి కలుషణం వంటి అంశాలను పూర్తి స్థాయిలో అధ్యయనం చేశారు. క్షేత్రస్థాయి సమీక్ష అనంతరం, తగు నివేదికను సిద్ధం చేసి జిల్లా పరిపాలనకు సమర్పించనున్నట్లు ఆర్డీవో రాణి సుస్మిత తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వ్యక్తులు, సంస్థలపై ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు.



ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని రక్షించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, ఇలాంటి నిర్లక్ష్య చర్యలపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ పేర్కొన్నారు.

# వేములవాడ రూరల్ మండల పరిధి వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మాజీ సర్పంచ్ కరుణాకర్

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలో గ్రామంలలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మెంథ తుఫాన్ భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ఓదార్చే ప్రయత్నం చేసిన ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్ తడిసిన ధాన్యాన్ని చూసి రైతుల బాధను ఓదార్చే ప్రయత్నం చేయడం జరిగింది మరియు పేద కుటుంబానికి కు చెందిన రైతులకు టర్ఫలిన్ కవర్లు ఇవ్వడం జరిగింది మరియు మీ యొక్క తడిచిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వం తరఫున కొనుగోలు చేసే విధంగా ఏర్పాటు చేస్తానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు ఇట్టి విషయాన్ని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండలంలోని అచ్చన్నపల్లి ఎదురుగట్ల చెక్కపల్లి గ్రామాలలో పరిశీలించనాని కరుణాకర్ తెలిపారు ఇక్కడ చెక్కపల్లి మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి నల్ల తిరుపతిరెడ్డి గజ్జల రమేష్ నరేడ్లా భూమీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పొన్నం రాజు మరియు అన్ని రూరల్ గ్రామాల రైతులు కాంగ్రెస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.




# రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకునేలాగా కృషి చేస్తాం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు మొంథా తుఫాను ప్రభావంతో నష్ట పోయిన ప్రతీ రైతును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకునేలా కృషి చేస్తాం అని తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర అన్నారు. కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గం చాగల్లు మరియు కొవ్వూరు మండలాలలో బిజెపి నాయకులతో కలిసి బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా చాగల్లులో పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ.. మొంథా తుఫాను ప్రభావంతో పంటలను నష్టపోయిన రైతులను కలవడం జరిగింది. మరో వారం రోజులలో చేతికి అందే పంటను తుఫాను ప్రభావంతో నష్ట పోవడంతో రైతులు చాలా బాధలో కనిపించారు. వారికి ధైర్యాన్ని చెప్పి, నష్ట పోయిన ప్రతీ రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని అందుకు మేము కృషి చేస్తాం అని భరోసా కల్పించాము. మొంథా తుఫాను' ను ముందుగా అంచనా వేసి నష్టాన్ని తగ్గించడానికి ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కలిసి పని చేశారు. సమర్థవంతమైన నాయకత్వం ఉంటే ఎంతటి ఉప్పెన'నైనా ఎదుర్కోవచ్చని ఈ సమన్వయం ఋజువు చేసిందని పిక్కి నాగేంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో చాగల్లు మండల బిజెపి అధ్యక్షులు తాళ్లూరి వరప్రసాద్, నాయకులు బోడపాటి ముత్యాలరావు, కరుటూరి జగదీశ్వరావు, దొంగా లక్ష్మీ నారాయణ, కుదప నాగరాజు, మాతు సత్యనారాయణ, బచ్చు నాగరాజు, శీలబోయిన శ్రీను, ప్రకాష్.. రైతులు పాల్గొన్నారు.



# నేల వాలిన వరి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం కుమారదేవం గ్రామం లో మొంథా తుఫాను కారణంగా పంట నష్ట జరిగిన పొలాలను సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస్ రావు గురువారం పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు దీనిలో భాగంగా వరి పడిపోయిన పొలాలు పనలు పై మొలక రాకుండా 5% ఉప్పు ద్రావణం పిచికారి చేయాలని తెలియజేశారు. చెలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని రైతులకు చెప్పారు. అలాగే తెగుళ్లు రాకుండా ముందస్తుగా క్యాబేండెజిమ్ లేదా 1 గ్రాము ఒక లీటరు నీటికి ప్రొపైకానాజోలు పిచికారీ చేయాలని తెలియజేశారు అలాగే ప్రతి రైతు సేవ కేంద్రంలో పంట నష్ట నమోదు మొదలైందని పంట నష్టం జరిగిన రైతులందరూ వారి పొలాలు గ్రామ వ్యవసాయ సహాయకులకు చూపించి పట్టదార పాసుబుక్ ఆధార్ బ్యాంక్ పాసుబుక్ వివరాలతో నమోదు చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి . గంగాధర్, రైతులు పాల్గున్నారు.

